ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం | కొత్త సంయుక్తతో వ్యంగ్య చిత్రాలతో తాజాసినీవార్తలతో వెలువడుమన్నది. | తప్పక చదవండి

హైదరాబాదు ఎడిషన్
ఉదయం
హైదరాబాదు
గురువారం
13—9—1979
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం : 66
సంచిక : 162
పుటలు : 6
వెల : 30 పైసలు

కాంగ్రెస్ అధ్యక్షునిగా అర్స్ ఏకగ్రీవ ఎన్నిక: ముఖ్యమంత్రి పదవికూడా నిర్వహణ

బెంగుళూరు, సెప్టెంబరు 12: కాంగ్రెస్ అధ్యక్షుడిగా, కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అరసు నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

మధ్యంతర ఎన్నికలలో పోటీ చేయడానికి కాంగ్రెస్‌ను సన్నద్ధం చేయడం తన కర్తవ్యమని శ్రీ అర్స్ ప్రకటించారు.

కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు శ్రీ అర్స్ కార్యవర్గం అనుమతితో కర్నాటక ముఖ్యమంత్రిగా పదవిని కొనసాగిస్తారు. అయితే తాను న్యూఢిల్లీలోని ఏ.ఐ.సి.సి. ప్రధాన కార్యాలయం నుండి కాంగ్రెస్ అధ్యక్షుని గా పని చేస్తానని ఆయన ప్రకటించారు.

శ్రీ అర్స్ విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా కాంగ్రెస్ ఎన్నికల వ్యూహాన్ని రూపొందించడంలో బూరెకును నిర్వహిస్తారని తెలియజేశారు.

తాను నిర్వహించవున్న మొట మొదటి పనులలో ఒకటి శ్రీ ఎం. జి. రామచంద్రన్ పార్టీ అయిన ఏ.ఐ.ఎ.డి.ఎం.కె. తో ఎన్నికల పొత్తును కుదుర్చుకోవడమని ఆయన చెప్పారు.

తాను జాకీటిల్లో [illegible] ఎటువంటి చర్చలు జరప లేదని, కాంగ్రెస్—జనతా (ఎస్) సంఘటనకు వామ పక్షాల మద్దతు లభించగలదని తాను [illegible] నమ్ముతున్నట్టు తెల్పారు.

మధ్యంతర ఎన్నికలకు ముందు తమ కర్నాటక కాంగ్రెస్, కాంగ్రెస్‌లో విలీనం అవుతుందని చెప్పారు.

శ్రీ అర్స్ ఏ.ఐ.సి.సి. సమావేశంలో స్వాగతోపన్యాసమిస్తూ శ్రీమతి గాంధిని ప్రశంసిస్తూ రాజకీయాలకు సంబంధించిన నీతి నియమాలు, ఆదర్శాలు తనకు ఎంతమాత్రం [illegible] చేశారని ఆయన తెల్పారు. ఈ లోపం నుండి ఆమె బైట పడలేరని, అనుభవం నుండి పాఠాలు నేర్చుకోడానికి తాను మారడానికి ఆమె ఒప్పుకోరని చెప్పారు.

శ్రీ జగన్ సింగ్‌కు ఆమె పోషకురాలుగా నుండడం ఇష్టపడు, తర్వాత బాక్‌మెయిల్ చేసే ప్రయత్నాలు విఫల మయ్యాక మద్దతును ఉపసంహరించుకోవడం గురించి ఆయన [illegible] సందర్భంలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ సమైక్యతకు తాను ఎంతో చిత్తశుద్ధితో కృషి చేశారని, అందుకు ఫలితంగా తాను కాంగ్రెస్ (ఐ)నుండినుండి బహిష్కరింపబడ్డానని, శ్రీమతిగాంధీకోసం ఏం చేయడానికైనా సిద్ధపడిన వ్యక్తిని అంత త్వరకోసే అటి బహుమానం అభించడం ఏత్తగా ఉన్నదని అన్నారు.

తాను సాధించిన సమైక్యతా ప్రయత్నాలను ఆయన వివరించారు. తనను బహిష్కరించిన వెంటనే కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ పార్టీ శ్రీ సంజయ్‌గాంధీని అభ్యర్థించిందని, "యువరాజు" సమక్షం నుండి ముందుకు వచ్చానని ఆయన పేర్కొన్నారు.

శ్రీ అర్స్ ఇక్కడ యువజన రాలీలో ప్రసంగిస్తూ సంజయ్‌గాంధిని దేశానికి ప్రధానిగా చేయడమే శ్రీమతిగాంధి ఆశయమని, ఈ లక్ష్యసాధనలో ఆమె సహనాయకుడు [illegible] తెలుగులోకి రావడాన్ని సహించలేకపోయారు చెప్పారు.

సామాజిక ఆర్థిక పరివర్తన ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్ పార్టీ హస్తాలను బలపరచాలని ఆయన యువకులను ఉద్బోధించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికయిందుకు శ్రీ అర్సును శ్రీ అర్సును శ్రీ స్వరన్‌సింగ్ యితర నాయకులు అభినందించారు.

శ్రీ అర్సును వేదికలలో నుంచి తోడ్కొని వెళ్లారు. వెంటనే ఆయన శ్రీ స్వరన్‌సింగ్ నుండి కాంగ్రెస్ అధ్యక్ష పదవిని స్వీకరించి సమావేశ కార్యక్రమాలను నిర్వహించారు.

[illegible] సమయంలో శ్రీ అర్సు కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికయినట్టు రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ మహమ్మద్ షఫీ ఖురేషి ప్రకటించగానే ఏ.ఐ.సి.సి. సమావేశానికి హాజరయిన ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహాతిరేకంతో హర్షధ్వనాలు చేశారు.

శ్రీ అర్సు [illegible]పున ఆరు నామినేషన్లు దాఖలయ్యాయని, అవి సక్రమంగానే వున్నాయని శ్రీ ఖురేషి చెప్పారు.

శ్రీ దేవరాజ్ అరసును కాంగ్రెస్ అధ్యక్షుడిగా చేయాలని కార్యవర్గం ఏకాభిప్రాయం వున్నట్టు కనిపించడం అవసరమని, ఇందుకు నికి వచ్చినట్టు ఏ.ఐ.సి.సి. సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ స్వరన్‌సింగ్ వెల్లడించారు.

పార్టీ ఇప్పుడు కీలకమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నదని, ఈ సమయంలో పార్టీ అల కలోలమైనటు గాక కలికితనం గా వున్నట్టు కనిపించడం అవసరమని, ఇందుకు ఏ.ఐ.సి.సి. సభలో కాంగ్రెస్ కృషి చేయాలని శ్రీ స్వరన్‌సింగ్ అన్నారు.

శ్రీ స్వరన్‌సింగ్ ఈ ప్రకటన చేయగానే సభలో హర్షధ్వానాలు మారుమ్రోగాయి.

కార్యవర్గ సభ్యులను, కేంద్ర ఎన్నికల సంఘం సభ్యులను కూడా ఏకాభిప్రాయం ద్వారా ఎంపిక చేయడానికి కార్యవర్గానికి వ్యవధి లేకపోయిందని ఆయన చెప్పారు.

ఎం. జి. ఆర్, కరుణానిధితో పట్నాయక్ చర్చలు

మద్రాసు, సెప్టెంబరు 12: కేంద్ర ఉక్కుమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ నేడు డి. ఎం. కె. అధ్యక్షుడు శ్రీ ఎం. కరుణానిధితో మూడు విడతలు, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్‌తో ఒక విడత చర్చలు జరిపారు. ఆయన డి. ఎం. కె., ఏ. ఐ. డి. ఎం. కె. లను తిరిగి విలీనం చేయడానికి కాని వాటి మధ్య అవగాహన కుదర్చడానికి కాని కల అవకాశాలను పరిశీలిస్తున్నారు.

ఆరను పేరును మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ శ్యామ్ చరన్ శుక్లా శ్రీయుతులు రాం ఖన్ యాదవ్, రాం శేఖర్ ప్రసాద్ సింగ్ (బీహార్) బీర్‌సింగ్ (జమ్ము—కాశ్మీర్) ప్రతిపాదించారు.

పార్టీ నుంచి అనేక మంది నిష్క్రమించిన ఫలితంగా దెబ్బతిన్న ప్రతిష్ఠను తిరిగి సంపాదించడం ఎలా? ఎన్నికలలో పార్టీ అనుసరించదగు వ్యూహం ఏమిటి అనే విషయాలను ఏ.ఐ.సి.సి. సభ చర్చించగలదు.

ఎన్నికల వ్యూహంలో భాగంగా జనతా (ఎస్)తోకలి పోటీ చేయడానికి ఉమ్మడి ఎన్నికల సంధానికను, పొత్తును ఈ సభ రూపొందించ గలదు. అయితే పార్టీ మాత్రం ఒక పార్టీతో విలీనం కాకుండా కాంగ్రెస్‌గానే కొనసాగుతుంది. ఏ. ఐ. సి. సి. రాజకీయ తీర్మానం [illegible] రెండు పార్టీల కూటమికి శ్రీ చరన్ సింగ్‌ను నాయకుడిగా ఆమోదిస్తోంది.

జీవిత విశేషాలు

శ్రీ అర్స్ మైసూరు జిల్లా హుణ్‌సూర్ తాలూకాకు చెందిన కళ్ళహళ్ళిలో ఒకరైతు కుటుంబంలో జన్మించారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు చెందిన మొదటి ముఖ్యమంత్రి ఈయనే మైసూరు రాష్ట్రం పేరును కర్నాటకగా మార్చిందికూడా ఈయనే.

శ్రీ అర్స్ పేరు మోసిన పార్లమెంటేరియన్. ప్రజలలో నుంచి పలుకుబడికల వక్త. ఆయన శ్రీమతిగాంధి 20 అంశాల కార్యక్రమాన్ని చాలా వరకు ఆచరణలో పెట్టారు తర్వాత ఆమెలో సుర్జన ఏర్పడినప్పుడు ఆయనను కాంగ్రెస్ (ఐ) నుండి బహిష్కరించారు. తర్వాత ఆయన ఒక వంక అస్వస్థతతో బాధ పడుతూనే కర్నాటక కాంగ్రెస్‌ను ఏర్పాటు చేశారు. ఒకవిధమైన అభిప్రాయాలు కల కాంగ్రెస్ వాదుల చరిత్రాత్మకమైన సదస్సును జరిపి 4వ తేదీన నిర్వహించారు.

ఆయన మైసూరు నిశ్వవిద్యాలయ సెనెటు సభ్యులు. ఆయన క్విట్ ఇండియా ఉద్యమంలో మైసూరులో పోరాటంలో పాల్గొన్నారు.

1952 లో హుణ్‌సూరు నియోజకవర్గం నుండి శాసన సభకు ఎన్నికయ్యారు. అప్పటి నుండి ఆయన ఆస్థానాన్ని నిలబెట్టుకుంటూ వస్తున్నారు.

సూటిగా శుభ్రమైన పార్టీ మళ్ళీ పునర్నిర్మించి పైకి తేవడంలో ఆయన దిట్ట.

మొట మొదటి సారిగా ఆయన 1972లో ముఖ్యమంత్రి అయ్యారు.

నేడే ఢిల్లీలో ఐ. కాం. పోటీ ఏ. ఐ. సి. సి. సమావేశం రాజకీయ ప్రకటన సమర్పణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: రేపు ఇక్కడ కాంగ్రెస్ (ఐ) జరిపే అధ్యక్షోపన్యాస పోటీ ఏ. ఐ. సి. సి. సమావేశానికి పార్టీ నాయకత్వము ఒక రాజకీయ ప్రకటనను సమర్పిస్తుంది.

చర్చించి ఆమోదించడానికి లాంఛనంగా ఒక రాజకీయ తీర్మానాన్ని ప్రతిపాదించనున్నారు. నేడు ఇక్కడ జరిగిన కాంగ్రెస్ (ఐ) కార్యవర్గ సమావేశం నిర్ణయించిందని పథకకార్యదర్శి శ్రీ ఎ. ఆర్. అంతూలే మధ్యాహ్నం ప్రకటించారు.

పోటీ ఏ. ఐ. సి. సి. సమావేశము రేపు ఒకే ఒకరోజు మాత్రం జరుగుతుంది. ఇప్పుడు రూపొందించబడుతున్న పార్టీ ఎన్నికల ప్రణాళికలో చేర్చేందుకు సభ్యుల సూచనలను ఆ సమావేశంలో స్వీకరించడం జరుగుతుందని పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గాంధి కార్యవర్గానికి చెప్పారు.

రేపటి సమావేశంలో తీర్మానం ప్రతిపాదిస్తే బాగుంటుందా లేక రాజకీయ ప్రకటన సమర్పిస్తే బాగుంటుందో చెప్పమని ఆమె కార్యవర్గాన్ని కోరారు. రాజకీయ ప్రకటన సమర్పిస్తే బాగుంటుందని కార్యవర్గం తీర్చి చెప్పింది.

కార్యవర్గ సమావేశానికి 14 మంది సభ్యులు, 38 మంది ఆహ్వానితులు హాజరయ్యారు. ఆహ్వానితులైన ప్రముఖులలో ముఖ్యులు పాటిల్స్ — ఎస్. కె. పాటిల్, వీరేంద్రపాటిల్, వసంతదాదాపాటిల్, శ్రీ జాఫర్ అమాన్ ఖాన్, శ్రీ [illegible] ఖాదియా, శ్రీ [illegible] పాలు మంతయ [illegible]న్నారు. వీరంతా ఇటీవలే ఐ.కాం. లో చేరారు.

ఈ ఐదుగురు, యిటీవలే ఐ. కాం.లో చేరిన శ్రీ ఎస్. బి. చవాన్, శ్రీ నరేంద్ర తిడ్కే రేపటి పోటీ ఏ. ఐ. సి. సి. సమావేశంలో ప్రసంగిస్తారని శ్రీ అంతూలే చెప్పారు.

ప్రభుత్వ ప్రకటనలపై నిషేధం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: డిశంబరులో లోకసభ మధ్యంతర ఎన్నికలు జరిగేవరకు— ఎన్నికలలో అధికార పక్షానికి అనుకూలంగా తన ప్రభావాన్ని చూపే "సూచనాత్మకమైన" అడ్వర్‌టైజుమెంటను ప్రభుత్వం ప్రచురించేయడాన్ని నిషేధించవచ్చు.

నేడిక్కడ ఎలెక్షన్ కమిషన్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో, ఎన్నికలలో రాజకీయ పార్టీలు పాటించవలసిన ప్రవర్తనా నియమావళికి ప్రభుత్వ అడ్వర్‌టైజుమెంట్లపై ఈ ఆంక్షను కూడా చేర్చారు.

ఇందిర, సంజయ్‌లు పోటీకి అనర్హులు కాకపోవచ్చు: షకీధర్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ సంజయ్‌గాంధి లోకసభ ఎన్నికలలో పోటీ చేయడానికి ఇప్పటి చట్టం ప్రకారం అనర్హులు కారు పోవచ్చునని చీఫ్ ఎన్నికల కమిషనర్ శ్రీ ఎస్. ఎల్. షకధర్ విలేఖరుల సమావేశంలో అన్నారు.

కల్లోలం అణచివేత చట్టాన్ని సవాలుచేస్తూ సుప్రీంకోర్టులో రిట్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: ఆంధ్రప్రదేశ్ కల్లోలం అణచివేత చట్టం రాజ్యాంగ విరుద్ధమని, [illegible] దాఖలైన రిట్ పిటిషన్‌పై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసింది.

రాజ్యాంగంలోని 14, 20 (1), 21 అధికరణాలను ఈ చట్టం అతిక్రమిస్తుందని కనుక చెల్లదని దరఖాస్తుదారుడు శ్రీ లక్ష్మణ్ రావు కోర్టులో సవాలు చేశారు. కల్లోలం అణచివేత చట్టం 4వ సెక్షన్‌లో కల్లోలిత ప్రాంతంగా ప్రకటించిన పోట ఇండియన్ పీనల్ కోడ్‌లో కొన్ని సెక్షన్ క్రింద పేర్కొన్న నేరాలను విధించే శిక్షలకు బదులు, మరణశిక్ష విధించాలని పేర్కొంటోంది. ఏనల్ కోడ్‌లోని 307, 363, 364, 365, 367, 368, 376, 392, 394, 395, 397, 398, 436 సెక్షన్‌ల క్రింద చేసిన నేరాలకు విధించే శిక్షలకు బదులుగా కల్లోలం అణచివేత చట్టం 4వ సెక్షన్‌లో పేర్కొన్నటు మరణశిక్ష విధించవచ్చునని పేర్కొనబడింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1978 అక్టోబర్ 4న ఒక ప్రకటన ద్వారా కరీంనగర్ జిల్లాలోని సిరిసిల, జగిత్యాల తాలూకాలు "కలోలిత ప్రాంతాలు"గా పరిగణించబడింది. జగిత్యాల తాలూకా జిల్లా మేజిస్ట్రేటు శ్రీ లక్ష్మణరావు ఒక క్రిమినల్ కేసులో నిక్కుకున్నాడు. మరో ఆరుగురు కలిసి, లతడి క్రిమినల్ కోడ్‌లోని 307 వ సెక్షన్ క్రింద హత్య చేయడానికి ప్రయత్నించాడని 120 బి) ఐ. పి. సి. క్రింద కుట్ర పన్నాడని నేరం ఆరోపించి 1979 జనవరిలో అతనిని నిర్బంధించారు. అయితే సెషన్స్ కోర్టు లక్ష్మణరావును బెయిలు మీద విడుదల చేసింది.

ఇప్పుడు అతని మీద చేసిన ఆరోపణలు రుజువు అయితే కల్లోలం అణచివేత చట్టం నిబంధనల క్రింద అతనికి మరణశిక్ష విధించే అవకాశం ఉంది. అలా కాక ఐ. పి. సి. 107 సెక్షన్ క్రింద అయితే సదేళ్ళ జైలు శిక్ష మాత్రమే విధించవచ్చు. కనుక ప్రభుత్వ చట్టం రాజ్యాంగ విరుద్ధమని అతను సుప్రీంకోర్టులో రిట్ దాఖలు చేశాడు.

న్యాయమూర్తులు శ్రీ ఆర్. ఎస్. సర్కారియా, శ్రీ డి. ఎ. దేశాయితో కూడిన డివిజన్ బెంచి దరఖాస్తును విచారించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసుజారీచేసింది.

దుర్భిక్ష ప్రాంతాలకు కేంద్రం సహాయం

హైదరాబాదు, సెప్టెంబరు 12: దురిక ప్రాంతాల ప్రజలకు నిమిత్తం ఆహారపదార్థాలు కొనుక్కోడానికి డబ్బులిచ్చేందుకు కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం కోరగలదని సహకారశాఖ మంత్రి శ్రీ ఎస్. అమరనాథరెడ్డి నేడు విలేఖరుల సమావేశంలో చెప్పారు.

ఇందుకు రెండు, మూడు కోట్ల రూపాయలు అవసరం కాగలదన్నారు. గ్రూపు గ్యారంటీ మీద ఒక్కొక్కనికి రు. 500 అప్పు ఇచ్చే వీలుంటుందని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రిని కలిసి ఈ అవసరాన్ని ఆయనకు వివరిస్తానని శ్రీ రెడ్డి అన్నారు.

ఐ. ఓ. సి. ఉద్యోగుల సమ్మె

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు సంబంధించిన 15000 మంది ఉద్యోగులలో 11000 మంది నేటి నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

మీర్ ఆలమ్ చెర్కువు సమీపాన గుర్తు తెలియని శవం

హైదరాబాదు, సెప్టెంబరు 12: పాతనగరం ప్రాంతంలోని మీర్ ఆలమ్ చెరువు సమీపాన నేడు ఒక శవం కన్పించింది. తలపైనా, కుడి చేరిపైనా గాయాలు కల్గిన ఆశవం నెత్తుటి మడుగులో పడిఉంది.

హత్యకు [illegible] పదునైన ఆయుధాలను వినియోగించినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. హతుని వయస్సు 50 ఏళ్లు ఉండవచ్చు. కాని అతను ఎవరు అయినదీ ఇంత వరకు తెలియ రాలేదు. పోలీసు డిప్యూటీ కమిషనర్ (క్రైమ్) శ్రీ ఎ. పి. బి. నాయర్ [illegible] జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు.

జనతా (ఎస్) తో పొత్తుకు ఏ.ఐ.సి.సి.లో పలువురి మద్దతు

బెంగుళూరు, సెప్టెంబరు 12: ఏ. ఐ. సి. సి రాజకీయ తీర్మానంలో పేర్కొనబడిన ఎన్నికల వ్యూహానికి, జనతా (ఎస్) తో పార్టీ పొత్తుకు సర్వసామాన్యంగా మద్దతు నిచ్చింది.

అయితే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మాజీ చీఫ్ విప్ శ్రీ చిపిన్‌పాల్‌దాస్, బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జయనారాయన్ తీర్మానాన్ని తీవ్రంగా విమర్శించారు.

ఏ. ఐ. [illegible] సమావేశం రాజకీయ తీర్మానంపై చర్చ జరుపుతున్నది. [illegible] రాత్రి 8—30 గంటలకు సమావేశం వాయిదా పడింది. గురువారం రేపు ఉదయం 9 గంటలకు సమావేశం ప్రారంభ మవుతుంది. రాజకీయ తీర్మానంపై చర్చ రేపు కొనసాగుతుంది. మధ్యంతర ఎన్నికలలో ఒక ప్రణాళిక, ఒక గుర్తుతో పోటీ చేయడానికి ప్రధాని శ్రీ చరన్ సింగ్ నాయకత్వం క్రింద కాంగ్రెస్ జనతా(ఎస్) తో నిజాయితీతో కూడిన పొత్తు పెటుకోవాలని తీర్మానం తెల్పుతున్నది.

శ్రీ వై. బి. చవాన్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీమతి ఇందిరా గాంధి పార్టీ ఒక్కే వ్యక్తికి చెందిన పార్టీ అని, అందువల్ల తాము ఆపార్టీతో పొత్తు కలుపుకోలేమని ఆపార్టీలో సూచరించే ప్రశ్నలేదని తెల్పారు.

ఆర్. ఎస్. ఎస్., జనసంఘంతో సంబంధాలున్నవారితో కూడా తాము ఎటి పొత్తు ఉండుకోలేమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ జనతా (ఎస్) ను ఏ పేరుతో పిలిచినా సరే ఆపార్టీతో పొత్తు కొనసాగించవలసి ఉన్నదన్నారు. కాంగ్రెస్ శ్రీయుతులు చరన్‌సింగ్, రాజనారాయన్, పట్నాయక్, బహుగుణ నాయకత్వంలోని పార్టీలతో పొత్తు పెటుకోవాలని, సి. పి. ఐ, మార్క్సిస్టు పార్టీ లనంటి ఇతర అభ్యుదయ పార్టీల మద్దతును కూడా సంపాదించాలని తెల్పారు.

కాంగ్రెస్ ఇతర పార్టీలతో విలీనమయ్యే ప్రశ్న లేదని ఆయన స్పష్టం చేశారు.

జనతా ప్రభుత్వ పతనానికి దారి తీసిన పరిణామాలు తర్వాత శ్రీమతిగాంధి నిర్వహించిన భూమికను ఆయన వివరించారు.

కేంద్ర రైల్వేమంత్రి శ్రీ టి. ఎ. పై మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయాలలో ప్రజల [illegible] నాగ్దానాలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఆయన మూడు నెలలకు, ఆరు నెలలకు ఏడాదికి, అవిధంగా పార్టీ కార్యక్రమాలు రూపొందించుకుని వాటిని వెంటనే అమలు పరచాలన్నారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కరన్‌సింగ్ మాట్లాడుతూ రామన్న ఎన్నికలు దేశంలో ప్రజాస్వామిక, మతతత్వాలు, నిరంకుశతత్వాలను చీల్చి వెండాడడానికి చివరి అవకాశమన్నారు.

బాంకు బులియన్లు, డిపాజిట్లపై వడ్డీ రేట్లు హెచ్చింపు

బొంబాయి, సెప్టెంబరు 12: బాంకులిచ్చే బులియన్లపై తీసుకునే వడ్డీ రేటును, డిపాజిట్‌లపై యిచ్చే వడ్డీ రేటును రిజర్వు బాంకు! బాగా పెంచింది.

రిజర్వు బాంకు ప్రకటించిన శ్రీ కొత్త వడ్డీ రేటు రేపటి నుండి అమలులోకి వస్తాయి.

వాణిజ్య పరమైన విస్తరణను అరికట్టేందుకు, దేశ ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ శక్తులను అరికట్టేందుకు శ్రీ చర్యలు [illegible] తీసుకున్నామని.

'హలధర్'

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: "హల్‌ధర్" ఎన్నికల గుర్తు తమదన్న జనతా (ఎస్) వాదం పరిష్కారమయ్యే వరకు ఆ గుర్తును వాడకుండే పోక్కు జనతాపార్టీకి వుండాలి ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎస్. ఎల్. షకధర్ చెప్పారు.

కాంగ్రెస్ జనతా (ఎస్) పొత్తు సమంజసమే: స్వరణ్ సింగ్

బెంగుళూరు, సెప్టెంబరు 12: కాంగ్రెస్‌పార్టీని మరింత ప్రయోజనాత్మకమైన, నిర్మాణాత్మకమైన, ఉపయోగకరమైన సన్నగా మార్చవలసిందిగా పార్టీ వారికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ స్వరన్ సింగ్ విజ్ఞప్తి చేశారు.

ఏ. ఐ. సి. సి. సమావేశంలో అధ్యక్షోపన్యాసంచేస్తూ, 1977 అక్టోబరులో ఏ. ఐ. సి. సి. సభ జరిగినప్పుడు ఉద్రేకపూరితమైన వాతావరణం ఏర్పడిందని, ఒకర్నొకరు తిట్టుకోవడం, దుమ్మెత్తి పోసుకోవడం వంటివి జరిగాయని, ఇటువంటివి ఇకముందు జరుగనివి ఆశిస్తున్నామని శ్రీ సింగ్ అన్నారు.

చరిత్రలో ఇటీవల సంభవించిన పరిణామాల ఫలితంగా కాంగ్రెస్ పార్టీపై బృహత్తరమైన బాధ్యత పడిందని, పార్టీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం విషయంలో ఈ బాధ్యతను నిర్వర్తించడానికి కావలసిన పద్ధతిలో పార్టీవారు వ్యవహరించవలసి వుంటుందని శ్రీ సింగ్ అన్నారు.

కాంగ్రెస్— జనతా (ఎస్) పొత్తు సమంజసమైనదే తప్ప అవకాశవాదంతో కూడినది కాదని శ్రీ స్వరన్‌సింగ్ అన్నారు.

జనతా పార్టీ చీలిపోయినందువల్ల ప్రయోజనాన్ని పొందడానికి ప్రయత్నం కూడా ఏమీ జరుగలేదని ఆయన చెప్పారు.

అభ్యుదయ, సామవక, సోషలిస్టు పార్టీలు — ఒకటిగా చేరాయని, ఈ పార్టీలమైత్రి జనతాపార్టీలు శ్రీమతి గాంధి నియంతృత్వం వల్ల ఎదురయ్యే ముప్పును ఎదుర్కొనడానికి దోహదం చేయగలదని ఆయన చెప్పారు.

'ఇక్కడే, ఇదే అద్దాల భవనంలో పదేళ్ళ క్రితం భారత జాతీయ కాంగ్రెస్‌లో చీలికకు అంకురార్పణ జరిగింది" అని శ్రీ సింగ్ బాధతో అన్నారు. 'కొందరు మిత్రులు ఐకమత్యం కోసం కృషి చేశారుగానీ చివరికి చేరుకు ఈ విషయంలో ఆశ్చర్య అనుభవం [illegible] తేదని వారు గ్రహించారు. ఏది ఏమయితేనేం. [illegible] అనుభవాలను దృష్టిలో వుంచుకుని మనం భవిష్యత్ కార్యక్రమాన్నిరూపొందించుకోవాలి' అని శ్రీ స్వరన్‌సింగ్ అన్నారు.

లాల్‌బాగ్ ఉద్యానవనంలోని అద్దాలమేడలో ఏ. ఐ. సి. సి. సభలు నేడు ప్రారంభమై [illegible] నాయి. ఇవాళ, రేపు జరుగుతాయి.

కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరించి శ్రీ స్వరన్‌సింగ్ ఈ సభలను ప్రారంభించారు. పతాకావిష్కరణ అనంతరం శ్రీ స్వరన్ సింగ్ ప్రసంగిస్తూ ఏ కారణంచేత [illegible] 30 పోయిన వారైనా సరే కాంగ్రెస్ పరంగా చారిత్రాత్మకమైన త్రివర్ణపతాకం నీడన దేశానికి సేవ చేసేందుకు ఈ సన్నాహాలో పూతం వచ్చిందని, పార్టీని విడిచిన అనేక మంది కర్ణాటక శాసనసభ్యులు తిరిగి కాంగ్రెసులో చేరారని, ఇతర రాష్ట్రాలలో కూడా దేవిధంగా జరుగుతోందని ఆయన చెప్పారు.

సెప్టెంబర్ 14 విడుదలకు ఉదయం ఆటతో



పేటెంట్లు కావలెను

అమ్మకానికున్న పేటెంట్ హక్కులు మరియు ప్రత్యేక టెక్నికల్ నిపుణులు ఆశించే రీతులో ఆర్డర్లు అతిత్వరలో పంపించుటకు సిద్ధంగా వున్నాము. వ్రాయండి: Premier Perpetuins, P.B.No. 2501, Coimbatore.9.

పూర్తి యౌవనం పొందండి



అత్యధునాతన విద్యలో నిపుణులైన డాక్టర్ రాజా ఎం.బి.బి.ఎస్ వంశపారంపర్యంగా వచ్చిన అరుదైన చికిత్సతో ఇరవై సంవత్సరాల వయస్సు నుండి అరవై సంవత్సరాల వయస్సు వరకు ఉన్న పురుషులకు పూర్తి ఆరోగ్యాన్ని పొందండి. అర్జెంటు కేసుల నిమిత్తం 12 గంటల నోటీసుతో సంప్రదించగలరు.

వేళలు : ఉ. 9.00 నుండి 1.00
సా. 4.00 నుండి 9.00 గంటలు

రాజా డిస్పెన్సరీ

స్టేషన్ రోడ్ కాచిగూడ, ప్రభాత్ టాకీస్ పక్కన
హైదరాబాద్—2. ఫోన్: 52519.

శ్రీ కె. డి. ఆర్. యస్. జూనియర్ కళాశాల, తురుమెళ్ల—522812

తెనాలి తాలూకా.

పై కళాశాలలో ఈ క్రింది ఉద్యోగములకు అర్హులైన అభ్యర్థుల నుండి 28—9—79 తేదీలోగా క్రింది వారికి చేరునట్లుగా దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులతో పాటు 15 రూపాయల్లో రిజిస్ట్రేషన్ రుసుము పంపిన ఎం.ఎ. బియ్ రసీదును దరఖాస్తులతో జతపరచవలయును. ఎం.ఎ. రసీదు లేని దరఖాస్తులు తిరస్కరింపబడుతుంది.

1. గణితశాస్త్రములో జూనియర్ లెక్చరర్.
2. సివిక్స్‌లో జూనియర్ లెక్చరర్.

అర్హతలు : 50% పైన మార్కులతో మొదటి లేక రెండవ తరగతి పొందు గ్రాడ్యుయేట్ డిగ్రీ కలిగియుండి, తెలుగు మీడియంలో బోధించ శక్తి గలిగియుండవలెను.

(3) ఇంగ్లీషులో సివిక్స్ జూనియర్ లెక్చరర్.

అర్హతలు : 50 శాతం పైన మార్కులతో మొదటి లేక రెండవ తరగతి పొందు గ్రాడ్యుయేట్ డిగ్రీ కలిగియుండవలెను.

దరఖాస్తు కాపీని డి.ఇ.వో., గుంటూరు వారికి పంపుతూ దరఖాస్తుదారులు 3.10.79 తేదీ 10 గంటలకు కాలేజి అవరణలో జరుగు ఇంటర్వ్యూకు వారి స్వంత ఖర్చులతో హాజరు కావలయును.

వై. మనోరమ,
సెక్రటరీ మరియు కరస్పాండెంట్

బహిరంగ వేలం

కాలకలిమిలి గడిచిన్నప్పటికి విడిపించని పత్రములు

కె. వి. రామలింగయ్య చెట్టి అండ్ కె.ఎం. పాండురంగయ్య చెట్టి, పాస్ బ్రోకర్ బజారు వీధి, చిత్తూరు వారి తాలూకా కాలపరిమితి గడిచిన్నప్పటికి విడిపించు పత్రములు వేలు కేటలాగులో వివరించిన ప్రకారం 25.9.79 ఉదయం గం. 10 ల నుండి బజారువీధి, చిత్తూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

గమనిక: పై వేలములకు సంబంధం గల అసాములకు ఏవి ఆశేషణలు ఉన్నను తగు నిదర్శనములు చూపినవారి పత్రములు వేలం నుండి మినహాయింపబడును.

కె. వి. రామకృష్ణారావు, ప్రభుత్వము అనుమతించిన వేలముదారు, 11/263 సంతపేట, నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, గవర్నమెంట్ డిపో లిమిటెడ్ నారాయణగూడా, హైదరాబాద్. ఏ. పి.

గవర్నమెంట్ డిస్టిలరీ, నారాయణగూడా, హైదరాబాద్‌వద్ద

బహిరంగ వేలం

ఈ క్రింద తెల్పిన పనికిరాని అయిటములను తేదీ 26—9—1979 నాడు బహిరంగ వేలంలో ఏలం వేయబడును.

1. చెక్క పెట్టెలు. 800 నంబర్లు
2. పాత చెక్క పెట్టెలు 314 నంబర్లు
3. 200 లీటర్ల కెపాసిటీ గల్గి, 14 గేజు మందం గల 2'—8" × 1'—10" సైజు జి. ఐ. పీపాలు. 294 నంబర్లు
4. 200 లీటర్ల కెపాసిటీగల్గి 18 గేజు మందం గల 2'—8" × 1'—10" సైజుగల జి. ఐ. పీపాలు. 386 నంబర్లు
5. 2'—0" × 1'—10" సైజుగల్గి 200 లీటర్ల కెపాసిటీగల్గి పూర్తిగాటుప్పు పట్టి పాడైన జి.ఐ. పీపాలు 54 నంబర్లు
6. 2'—10" × 2' × 8" సైజుగల్గి 450 లీటర్ల లీటర్ల కెపాసిటీతో 10 గేజు మందంగల జి.ఐ. పీపాలు 36 నంబర్లు
7. 3'—4" × 9'—3" సైజుగల్గి 420 లీటర్ల కెపాసిటీతో 10 గేజు మందంగల జి.ఐ. పీపాలు. 1 నంబర్లు
8. పనిచేయని సైకిళ్లు. 5 నంబర్లు

ఈ లాటును గవర్నమెంట్ డిస్టిలరీస్ నారాయణగూడా, హైదరాబాద్ వద్ద తేదీ 25—9—79నాడు ఆఫీసు పని వేళలందు తనిఖీ చేసికొనవచ్చును.

జనరల్ మేనేజరు
గవర్నమెంట్ డిస్టిలరీస్,
హైదరాబాద్.

DIPR No. 826/Advt/79

దేశ రక్షణకు యువజనులు పూనిక: స్వరణ్ సింగ్

బెంగుళూరు, సెప్టెంబరు 12 : దేశ చరిత్రలో ఇప్పుడు అత్యంత కీలకమైన పరిస్థితి ఎదురైనదని, ప్రజాస్వామ్యానికే గాక పార్లమెంటరీ వ్యవస్థకే ఈనాడు ముప్పు వాటిలినదని, ఈ సవాలును ఎదుర్కొనడానికి యువజనులు పూనిక వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ స్వరణ్‌సింగ్ పిలుపు ఇచ్చారు.

ఇక్కడ జరిగిన యువజన కాంగ్రెస్ సభను మభిగిస్తూ, యువజనులు గముక ఈ సవాలును ఎదుర్కొన గలిగితే, కాంగ్రెస్‌నే గాక, ప్రజాస్వామ్యాన్ని రక్షించిన ఘనత వారికి దక్కుతుందని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో కేంద్ర విద్యామంత్రి డా. కరణ్‌సింగ్ మాటాడుతూ, స్వాతంత్ర్యం రావడానికి ముందున్న వాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం సిద్ధాంతాలను వదులుకున్న వారని ఆలోచించారు.

కాంగ్రెస్ వాయకత్వాన్ని పూర్తిగా మార్చి, ఏ. ఐ. సి. సి. లోనూ, పార్టీకి వెలిపల ఇతర విధాన నిర్ణయాక సంస్థలలోనూ, యువజనులకు స్థానం కల్పించాలని ఆయన సూచించారు. వృద్ధ వాయకులు యువజనులతో కలసి పనిచేయాలని, లేకపోతే వీరు లేకుండానే యువకులు ముందుకు సాగగలరని డా. సింగ్ అన్నారు.

తనకు మంత్రి పదవిపై వ్యామోహం లేదని, రాజీనామా ఇచ్చి పార్టీకి సేవ చేయడానికి, సమైక్య శక్తిగా పార్టీ అవతరించేందుకు తోడ్పడటానికి సిద్ధంగా వున్నామని ఆయన చెప్పారు.

ఉప ప్రధాని శ్రీ వై. బి. చవాన్ మాటాడుతూ, గత సంవత్సరం కాంగ్రెస్ చీలిన అనంతరం పార్టీని నడిపించడానికి నిరంతరాయమైన పోరాటం జరుగుతోందని, ఈ ప్రయత్నంలో సాధించిన విజయం కాంగ్రెస్ సిద్ధాంతాలకు చిత్త శుద్ధితో, దీక్షతో, శ్రమించిన యువజనులకు అభించిన విజయమని అన్నారు.

ఇందిరపై ఆరోపణ

1978లో కాంగ్రెస్ ఐక్య మత్యాన్ని శ్రీమతి ఇందిరాగాంధి దెబ్బతీశారని శ్రీచవాన్ ఆరోపించారు.

శ్రీమతి గాంధి తమ ఇష్టం వచ్చినట్టు చేయడానికి కాంగ్రెస్ తన స్వంతపార్టీ కావాలని కోరుకున్నారని, చీలిక తరువాత కాంగ్రెస్‌ను నిలబెట్టడానికి చాలా పాటుపడవలసి వచ్చిందని, ఇందులో విజయం సాధించ గలిగామని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడానికి, పజలలో ఉత్సాహాన్ని రేకెత్తించడానికియువజన కాంగ్రెస్ ఎంతో దోహదగలదని పార్టీ అధ్యక్షుడు శ్రీ స్వరణ్‌సింగ్ తెల్పారు.

మహావేశం ఆశరుకాబోతున్న సమయంలో శ్రీ స్వరణ్‌సింగ్ వచ్చారు. ఆయనను చూసి కొందరు "మాకు తలుపు వార్ కావాలి" అంటూ నినాదాలు చేయడంతో కొంతసేపు సభలో కలకలం ఏర్పడింది.

ప్రస్తుతం జాతీయస్థాయిలో పోటీ చేస్తున్న పార్టీలు లేక సంఘటనలు మూడు ఉన్నాయని, అవి జనతా పార్టీ, కాంగ్రెస్(ఐ) తమ పార్టీ అని శ్రీ స్వరణ్‌సింగ్ తెల్పారు.

ఇప్పుడు మిగిలి ఉన్న జనతా పార్టీలో ఆర్. ఎస్. ఎస్. జనసంఘం ప్రాబల్యం ఎక్కువగా ఉన్నదని, జనసంఘం, ఆర్. ఎస్. ఎస్. 'బాబూజీ' పేరిట హరిజనులను తమ సభానికి తిప్పుకోవడానికి ప్రయత్నిస్తారని, ఎన్నికలలో ఈ పరిస్థితిని రామ ఎదుర్కొనవలసి ఉన్నదని ఆయన చెప్పారు. శ్రీమతి గాంధి ప్రాతినిధ్యం వహిస్తున్న మంకిపూరి నియోజకవర్గానికి, పథక పారంపర్య పాలనకు చిహ్నంగా ఉన్నదన్నారు. శ్రీమతి గాంధి ఆమె కుమారుడి వల్ల ఇబ్బందులకు లోనైనవారు ప్రజలకు తమ అనుభవాలను తెలియచేయాలని కోరారు.

ప్రజాస్వామ్యానికి, పార్లమెంటరీ వ్యవస్థకు ముప్పు నిర్మడిందని, వాటిని కాపాడకపోతే ఇప్పటికన్నా ఘోరమైన పరిస్థితి ఎదుర్కొనవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

యువజన కాంగ్రెస్ పక్షాల సమస్యలకు పరిష్కారాలను కనుగొనాలని కోరారు.

దేశం ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను నిరుద్యోగం ఒకటని ఆయన చెప్పారు.

1978లో కాంగ్రెస్ చీలిపోవడానికితనే కారణమని, అందుకు తాను పశ్చాత్తాపపడటంలేదని, తాను కాంగ్రెస్‌లో చీలిక తెచ్చిఉండకపోతే కాంగ్రెసుకు ఆపరేషనా నిలబడిఉంతిది కాదని శ్రీ అర్స్ తెల్పారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ప్రియరంజన్ దాస్‌మున్షీ, అధ్యక్షోపన్యాసమున్నూ, దేశ సుస్థిరత, కావాలో మారుతి సుస్థిరత కావాలికి నిర్ణయించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యమే కావాలో వంక పాలనకావాలో తేల్చుకోవాలన్నారు.

ప్రస్తుత కంపూచియా ప్రభుత్వాన్ని వెంటనే గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ యువజన కాంగ్రెస్ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

విజయవంతమయిన 16 వ సంయుక్త వారం

సాగర్ (ఆలిండియా)
ప్రేమాభిషేక్ టాకీస్ నవభారత్‌నగర్
రోజు 3 ఆటలు: 2.30, 6.00 & 9.00
నటరాజ్ నల్గొండ
నర్తకి (ఖమ్మం)
(ఉదయం 11 గంటలకు)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు ప్రకటన

చిత్తూరు జిల్లాలోని మూడు రెవిన్యూ డివిజనులకు చెందిన అనగా చిత్తూరు డివిజనులోని చిత్తూరు, బంగారు పాళ్యం పుత్తూరు తాలూకాలు, నంద్రగిరి, రెవిన్యూ డివిజనులోని చంద్రగిరి, శ్రీ కాళహస్తి, సత్యవేడు తాలూకాలు మరియు సుబ్రహ్మణ్యపురం రెవిన్యూ డివిజనులోని కుప్పం తాలూకాలలోని అన్ని గ్రామాలకు 5 సంవత్సరముల నర్యంతము సర్వేడిమార్కేషను రాళ్ళు సప్లై చేయుటకు అసిస్టెంటు డైరెక్టరు సర్వే మరియు ల్యాండు రికార్డు వారిచే 5—10—79 తేది మధ్యాహ్నము 12 గంటల వరకు సీలు వేయబడిన టెండర్లు స్వీకరింపబడును. స్వీకరింపబడిన టెండర్లు అదేరోజున మధ్యాహ్నము ఒంటి గంటకు అసిస్టెంటు డైరెక్టరు సర్వే మరియు ల్యాండు రికార్డు వారిచే తెరవబడును.

టెండరు డాక్యుమెంటు పారములు, ప్రత్యేక వివరణలు (స్పెసిఫికేషన్సు) షరతులు తదితర వివరములు దిగువ కనబరచిన కార్యాలయములో పనివేయు వేళలలో ఉచితముగా పొందవచ్చును.

(సం) యస్. సుబ్బన్న.
జిల్లా సర్వే మరియు
ల్యాండు రికార్డు కార్యాలయము
చిత్తూరు.

DIPR No. 829/Advt/79

బీహార్, యు. పి. లలో ఎన్నికల వాతావరణం

లోకసభ సీటులో 25 శాతం పైగా ఉన్న బీహార్, యు. పి లలో ఎన్నికల ఫలితాలు ఎలాగ ఉంటాయి? ఏ పార్టీ కయినా మెజారిటీ వస్తుందా? . . .

జనతా (లౌకిక), కాంగ్రెసులు కలసి ఒక్కటి తమ బలాన్ని నిరూపించుకోగలవని ఆశిస్తున్నాయి.

కాంగ్రెసు ఇందిరా ఎన్నికల రంగంలోకి జోరుగా దిగుతోందని అనటంలో సందేహం లేదు. 1977లో బాగా దెబ్బతిన్నదైన శ్రీమతి గాంధి ఈ ప్రాంతంలో మంచి విజయం సాధించ గలమని అనుకుంటున్నారు.

జనతా కనుక ఈ ప్రాంతంలోకొంతయినా నిలబడకపోతే, దేశంలోని "ప్రధానపక్ష త్రయం"లో ఒకటి అని చెప్పుకోలేదు.

జనతా (లౌకిక) — కాంగ్రెసులు గ్రామ ప్రాంతపు వోటులు తమకే బాగా రాగలవని అనుకుంటున్నారు. "వెనుకబడిన కులాల" వారు గ్రామాలలో 30 శాతం వోటుగల వారు గనుక తమకు మంచిదని వారి అభిప్రాయం. అల్పసంఖ్యాకులు హరిజనులలో కూడా కొందరు తమకే వోటు వేస్తారని వారు నమ్ముతున్నారు. భారత కమ్యూనిస్ పార్టీ, మార్క్సిస్టు, కమ్యూనిస్టు పార్టీల సహాయంతో ఇతర వర్గాల వోటు కూడా కొంత తమకి రాగలవని వారు అనుకుంటున్నారు.

కాంగ్రెసు (ఇందిరా) అంచనా ప్రకారం జనతా అనంతరం వోటరులు తమనే అభిమానంతో చూస్తారని, తిరిగి అధికారంలోకి వచ్చి దశాబ్దాలుగా ఉంటున్న కాంగ్రెసు పలుకుబడిని తిరిగి ఉద్ధరించాలని వారి ఆశయం.

బాబూ జగ్‌జీవన్‌రామ్, జన సంఘం వారు కలసి హరిజనుల వోటుల సహకారంతో మంచి విజయం సాధించ గలరని జనతా పార్టీ వారు అనుకుంటున్నారు.

పరిస్థితులు యదార్థంగా ఎలాగ ఉన్నాయి? అన్ని పార్టీల అంచనాలలోనూ కొంత నిజం ఉంటుంది. ఏది నిజమయినప్పటికీ త్రిముఖంగా జరిగే పోటీవలన ఎవరు నెగ్గుతారన్న ప్రశ్నకి సమాధానం చెప్పటం సరింత కష్టం అవుతోంది.

1974లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెసు వోటు శాతం అంతకుముందు కన్నా పడింది. కానీ సీటుల శాతం బాగా ఎచ్చింది. శ్రీ చరణ్‌సింగ్ పార్టీ అయిన భారతీయ క్రాంతి దళం 98 సీటులు, జన సంఘం 46 సీటులు మాత్రం తెచ్చుకోగలిగాయి.

శ్రీమతి గాంధికి 1974లో లాభం చేకూర్చిన మైత్రులు సరిపోవు. కాంగ్రెసు దళానికి సంక్రమించాయి. 1974 కాంగ్రెసు ఇప్పుడు ఇందిరాగా ఉంది— పెద్దభాగం కాంగ్రెసు (ఇందిర)లో వచ్చినప్పటికీ(ఇ. సి. ఐ.)

గోదావరి పుష్కరాల సందర్భంగా మల్లవరం ఎండోమెంట్ సంస్థవారు రాజమండ్రిలో యాత్రికులు పిండప్రదానం చేయడానికి రెండు తీర్థవిధి కేంద్రాలను నిర్మించారు. టబాంలో ఆగ్నీయంగా రెండు ద్వారాలను కూడా నిర్మించారు. వీరు రు. 50 వేల ఖర్చులో యాత్రికులకు పౌరాణికులు తెలుపజేసారు. ఈ సంస్థ ఏరియా సేల్స్ మేనేజర్ శ్రీ ఎం. నరేంద్ర బాబు శంకరాచార్య ప్రవచనాలను ఏర్పాటు చేశారు.

Andhra Pradesh State Electricity Board

ఆపరేషన్ సర్కిల్, ఖమ్మం

టెండరు నోటీసు నం. SEE(O)KMM: T.10/79—80 కు

సమయం పొడిగింపు

పనిపేరు : స్పెసిఫికేషన్ నం. SEE/O/KMM/T/27/79—80. ప్రకారం (డాయింగ్‌నందు వున్న విధంగా బి.పి.ఎల్.ఎం.ఎస్ షీట్లతో 'బి' టైపు బాక్సుల ఫ్యాబ్రికేషన్ మరియు నిర్మాణము.

టెండరులు అమ్మకం మరియు తెరువబడు గడువు తేదీలను లోతు క్రింది విధంగా పొడిగించబడ్డాయి.

అమ్మకములకు గడువు తేదీ మరియు సమయం 12—9—1979.

టెండర్లు అందుకోవబడు గడువు తేదీ మరియు సమయం. 21—9—1979 నాడు ఉ. 11 గంటలకు.

టెండర్లు తెరువబడు గడువు తేదీ మరియు సమయం. 21—9—1979 నాడు మ. 12—30 గంటలకు.

ఇతర నియమ నిబంధనలు సహార్యతేక యథావిధంగా వుండగలవు.

ఫోలియో : 8201 (3 లైన్లు)
తంతి : "OPERATION"
Lr. No. 876

(సం.) ఎ. భక్తవత్సలం
సూపరింటెండింగ్ ఇంజనీరు.

విజయవంతమైన 10 వ సంయుక్త వారము!

— రోజూ 3 ఆటలు —
2.30 6:00 & 9.00

సుదర్శన్ 35 ఎంఎం
రిజర్వుకూర్చీలు—హైదరాబాదు
ఆరు 2 రోజులు మాత్రమే
అంజలి
(సికింద్రాబాదు)
ప్రభాత్ (విజయవాడ)
అన్నపూర్ణ (జగ్గయ్యపేట)
సెలెక్టు థియేటర్లు

విజయవంతమయిన 16 వ సంయుక్త వారం
(రోజు 3 ఆటలు 2—45, 6—15 9—15)

వెంకటేశ
రిజర్వుకూర్చీలు, హైదరాబాద్
అజంతా (సికింద్రాబాద్)
దుర్గాకళామందిర్ (నరసరావుపేట)
అంబే (ఖమ్మం)
జయలక్ష్మి (విజయవాడ)
శకుంతల (విశాఖపట్నం)
నటరాజ్ (కరీంనగర్)
దుర్గా కళామందిర్ (నల్గొండ)
అడ్వాన్సు బుకింగ్— రోజూ ఉ. 11 గం. నుండి మ. 1 గం. వరకు & సా. 4 గం. నుండి 5—30 వరకు కలదు.

విజయవంతమైన 11 వ సంయుక్త వారం

శాంతి రిజర్వుకూర్చీలు (హైదరాబాదు)
రోజు 3 ఆటలు 2.30 6.00 & 9.00
సటరాజ్ (ఎ.సి.సికింద్రాబాద్) (రోజు ఉదయం 11 గంటలకు)
లత రిజర్వుకూర్చీలు, హైదరాబాద్ (రోజూ ఉదయం 11—30 గంటలకు)
రోజ్ (కరీంనగర్)
కృష్ణకళామందిర్ (వరంగల్)
—ఎస్.ఎన్.ఎ.పి. రిలీజ్

నేడు 71 వ రోజు



వసంత రిజర్వుకూర్చీలు, హైదరాబాద్ రాజేశ్వరి సికింద్రాబాద్
రోజు 3 ఆటలు — 2—15 5—45 & 9—00
రామా బి/సి, వరంగల్ నటరాజ్ నిజామాబాదు నర్తకి ఖమ్మం వెంకటేశ్వర కరీంనగర్
— ఎస్.ఎన్.ఎ.పి. రిలీజ్

ఎండోమెంట్స్ డిపార్టుమెంట్

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

D. Dis. No. M3/MA. 3/79 తేది 21—8—1979

విషయం:—ఎండోమెంట్సు— కడపజిల్లా, బద్వేలుతాలూకా, కొండిమల్లాయపల్లి (గ్రామం)లోని శ్రీ కొండసింగరాయస్వామి దేవస్థానంకు చెందిన భూమి బహిరంగ వేలం నిమిత్తం చటం పు సెక్షన్ 74(1) క్రింద అనుమతి ఉత్తర్వులు.

రెఫరెన్సు:—1. పై దేవాలయపు ట్రస్టు బోర్డు యొక్క రిజల్యూషన్ తేది 29.3.77
2. అసిస్టెంట్ కమీషనర్, కడపవారి ఆర్. నెం. 3775/76/ఎ4/1.8.78
3. చటంలోని సెక్షన్ 74 (1) క్రింద ఆర్. సి. నెం. ఎ5/10874/78 తేది 16.3.73 ద్వారా ఈ కార్యాలయపు నోటీసు.

శ్రీ కొండసింగరాయస్వామి దేవస్థానం, కొండి మల్లాయపల్లి (గ్రామం బద్వేలు తాలూకా కడప జిల్లాకు చెంది వున్నటువంటి ఈ దిగువ చిట్టాలో తెల్పిన భూమిని చటం పు సెక్షన్ 74 (1) క్రింద బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు సదరు దేవాలయపు చైర్మన్ అనుమతి నిమిత్తం దరఖాస్తు చేసి వున్నారు. పై భూమిని అమ్మటం అవసరమైనదిగాను మరియు దేవాలయానికి లాభించేకార్యంగలదని తెల్పుతూ అసిస్టెంట్ కమీషనర్, ఎండోమెంట్ కడపవారు సిఫార్సు చేసి వున్నారు. చటం పు సెక్షన్ 74 (1) క్రింద మరియు దానిలోని నిబంధనల ప్రకారం ఈ అమ్మక విషయంలో ఆక్షేపణలు మరియు సలహాలు ఏమైనా వున్నచో తెలుపవలసిందిగా కోరుతూ ఈ అమ్మకం విషయం ఎ. పి. గజెట్‌లో ప్రకటించడమైనది. ఈ నోటీసు విషయంలో ఏవిధమైన ఆక్షేపణలు రాలేదు.

కనుక, అమలు సందుగల నిబంధనలను పాటిస్తూ సదరు భూమిని అమ్మవలసిందిగా పై దేవాలయపు చైర్మన్‌కు అనుమతి ఇవ్వడమైనది.

షెడ్యూలు

భూమి వున్న గ్రామం పేరు, తా., & జిలా.	సర్వే నం.	నిస్తీర్ణం ఎ.సెంటు	హద్దులు
కొండిమల్లాయపల్లి (గ్రామం) బద్వేలు తా. కడపజిలా.	320/1	4—76 సెంటు	తూర్పు : జడ్. పి. పబ్లిక్ బాండ్ ఎస్. నెం. 449 పశ్చిమం: శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం స.నెం. 328 దక్షిణం: శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి స.నెం. 328 ఉత్తరం: వీరనారాయణపురం (గ్రామం) ఎస్. నెం. 320

ఈ విషయంలో ఈ క్రింది షరతులు పాటించవలసి వున్నది.

1. 1966 XVII చటం పు 78 (1) సెక్షన్ క్రిందరూపొందించిన నిబంధనలలోని 6వ నిబంధన ప్రకారం, ఈ విషయపు సమాచారం అందిన తేదీల గాయతు వారం లోపలలోగా అమ్మకపు షరతులను కమీషనర్‌కు పంపవలెను. (2) 1966 XVII చటం సెక్షన్ 74 క్రింద రూపొందించిన నిబంధనలలోని 5వ నిబంధన ప్రకారం, అమ్మకంను అసిస్టెంటు కమీషనర్ లేదా డిప్యూటీ కమీషనర్ సమక్షంలో జరుపవలెను. (3) ఈ అమ్మకం కమీషనర్‌చే రుచి ఖరారు లోబడి వుండును. (4) అమ్మకపు ప్రోసీడ్స్‌ను షెడ్యూల్డ్ లేదా జాతీయ బ్యాంకులో వడ్డీ లభించే డిపాజిటులో నుంచవలెను. (5) అమ్మకపు డీడ్‌ను కొనుగోలుదారుడు లేదా కొనుగోలుదారుల ఖర్చుం పైనే వ్రాసి ఇవ్వవలెను. (6) అమ్మకపు ప్రోసీడ్సు లోబడివారి పాలన వ్యవహారాలకు లేదా ఏదేని ఇతర వనులకు వినియోగించరాదు మరియు అమ్మకపు ప్రోసీడ్స్‌పై ఏవిధమైన ఋణం పొందరాదు.

(కమీషనర్ ఉత్తర్వులో)
(సం) పి, ఆనందరావు ముదలియార్
జాయింట్ కమీషనర్.

APPSC Advt. No. 22/1979

గ్రూపు-II సర్వీసెస్ (బి. ఏ. స్థాయిలో)

గ్రూపు—II సర్వీసులో డైరెక్ట్ రిక్రూట్‌మెంటు ద్వారా ఈ దిగువ ఉద్యోగములలో నియమించబడుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

వ. నెం.	ఉద్యోగం పేరు	ఖాళీల సంఖ్య	జీతం స్కేలు రూ.
1.	ఎక్సైజు ఇన్‌స్పెక్టర్ ..	21	480—900
2.	అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్:	17	410—750
3.	మున్సిపల్ కమీషనర్ గ్రేడు—III (*)	2	480—900
4.	రిజర్వు సబ్‌రిజిస్ట్రార్	4	360—700
5.	అసిస్టెంట్ కమర్షియల్‌టాక్స్ ఆఫీసర్:	నివరములందలేదు	480—900
6.	శాఖాధిపతుల కార్యాలయములలో యు. డి. గుమాస్తాలు.	50 (ఖాళీలు పెరిగే అవకాశం గలదు)	310—560
7.	యు.డి. ఇన్‌స్పెక్టర్:హెచ్.ఆర్&పి.డి.శాఖలో :	3	310—560
8.	యు. డి. అకౌంటెంట్	67	310—560
9.	లేడి కమీషనర్ *	1	310—560

* 1 మరియు 2 గ్రేడు మున్సిపాలిటీలలోని మేనేజరు లేదా సెలక్షన్ అండ్ స్పెషల్ గ్రేడు మున్సిపాలిటీలలోని రెవెన్యూఆఫీసర్లు— ఈ కేటగిరీలో ప్రాధేషను పూర్తి చేసియున్న వారిచే భర్తీచేయబడుటకు ఒక ఖాళీ రిజర్వు చేయబడినది.

ఖాళీలు సంఖ్య పెరిగే అవకాశము గలదు.

స్త్రీలు మాత్రమే దరఖాస్తు చేయుటకు అర్హులు.

అర్హతలు: ఒక బాచలర్స్ డిగ్రీ.

వయస్సు: 1—7—1979:— 37 సంవత్సరాలు.

సోషల్‌వర్క్‌లో ఒక డిగ్రీ లేదా డిప్లొమా ఉన్నవారికి వ. నెం. 2 లోని ఉద్యోగానికి మాత్రం 39 సంవత్సరములు. స్థానిక సంస్థలనుంచి వ. నెం. 3 లోని ఉద్యోగానికి దరఖాస్తుచేయుటకు అర్హులైనవారికి 50 సంవత్సరములు.

రిజర్వు—సబ్‌రిజిస్ట్రార్లకు: 1—7—1979 నాటికి కనీసం 20 సం. లు గరిష్ఠ వరిమితి 37 సం. లు.

ఎక్సైజు ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలకు శారీరక ప్రమాణాలు: ఎత్తు 165 సెం.మీ. కు తగ్గరాదు. ఛాతి చుట్టు కొలత పూర్తి శ్వాస పీల్చినపుడు 81 సెం. మీ. కు తగ్గరాదు. శ్వాస పీల్చినపుడు కనీసం 5 సెం. మీ. విస్తరణ వుండవలెను.

ఒకటి లేక అంతకు మించి ఉద్యోగాలకు ఒకే దరఖాస్తు ఫారం ఉపయోగించవలెను.

గమనిక: స్థానికభ్యర్థులకు రిజర్వేషను పథకము డైరెక్టరేట్స్, శాఖాధిపతుల కార్యాలయముల లోని యు.డి.గుమాస్తాలు/యు.డి. అకౌంటెంట్సుకుతప్ప మిగతావారికి వర్తించును.

ముగింపు తేది 11—10—1979.

పూర్తివివరములు, దరఖాస్తుఫారములకు సెక్రటరీ,ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్‌కమిషన్, హైదరాబాదువారికి అభ్యర్థన పెటుకొనవలెను. సదరు అభ్యర్థనతో అసిస్టెంట్ సెక్రటరీ ఏ.పి. పబ్లిక్ సర్వీస్‌కమిషన్, హైదరాబాదువారిపేరు 13—9—1979న అటు తర్వాత ప్రచురించిన రు. 4—00 విలువగల క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టల్‌ఆర్డరును జతపర్చవలెను.

కమిషన్ ఆఫీసు కౌంటరులో రు. 8 గం. నుంచి సా. 10—30 గం. లోపు రు. 2.50 తొక్కించెలించి స్వయంగా పొందవచ్చును. పేం కౌంటరులో పోస్టల్ ఆర్డరు / స్టాంపు డ్రాపులు అంగీకరించబడవు.

ఎండోమెంట్ డిపార్టుమెంట్

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

D. Dis. No. M3/MA. 3/79 తేది 21—8—1979

విషయం:—ఎండోమెంట్సు— కడపజిల్లా, బద్వేలుతాలూకా, కొండిమల్లాయపల్లి (గ్రామం)లోని శ్రీ కొండసింగరాయస్వామి దేవస్థానంకు చెందిన భూమి బహిరంగ వేలం నిమిత్తం చటం పు సెక్షన్ 74(1) క్రింద అనుమతి ఉత్తర్వులు.

రెఫరెన్సు:—1. పై దేవాలయపు ట్రస్టు బోర్డు యొక్క రిజల్యూషన్ తేది 29.3.77
2. అసిస్టెంట్ కమీషనర్, కడపవారి ఆర్. నెం. 3775/76/ఎ4/1.8.78
3. చటంలోని సెక్షన్ 74 (1) క్రింద ఆర్. సి. నెం. ఎ5/10874/78 తేది 16.3.73 ద్వారా ఈ కార్యాలయపు నోటీసు.

శ్రీ కొండసింగరాయస్వామి దేవస్థానం, కొండి మల్లాయపల్లి (గ్రామం బద్వేలు తాలూకా కడప జిల్లాకు చెంది వున్నటువంటి ఈ దిగువ చిట్టాలో తెల్పిన భూమిని చటం పు సెక్షన్ 74 (1) క్రింద బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు సదరు దేవాలయపు చైర్మన్ అనుమతి నిమిత్తం దరఖాస్తు చేసి వున్నారు. పై భూమిని అమ్మటం అవసరమైనదిగాను మరియు దేవాలయానికి లాభించేకార్యంగలదని తెల్పుతూ అసిస్టెంట్ కమీషనర్, ఎండోమెంట్ కడపవారు సిఫార్సు చేసి వున్నారు. చటం పు సెక్షన్ 74 (1) క్రింద మరియు దానిలోని నిబంధనల ప్రకారం ఈ అమ్మక విషయంలో ఆక్షేపణలు మరియు సలహాలు ఏమైనా వున్నచో తెలుపవలసిందిగా కోరుతూ ఈ అమ్మకం విషయం ఎ. పి. గజెట్‌లో ప్రకటించడమైనది. ఈ నోటీసు విషయంలో ఏవిధమైన ఆక్షేపణలు రాలేదు.

కనుక, అమలు సందుగల నిబంధనలను పాటిస్తూ సదరు భూమిని అమ్మవలసిందిగా పై దేవాలయపు చైర్మన్‌కు అనుమతి ఇవ్వడమైనది.

షెడ్యూలు

| భూమి వున్న గ్రామ

రాజకీయ శక్తుల పునరేకీకరణ: కొత్త అధ్యక్షుడు అర్స్ పిలుపు

బెంగుళూరు, సెప్టెంబరు 12: దేశంలో విడిచి రాజకీయ శక్తుల మధ్య సమన్వయమైన పునరేకీకరణ [illegible] కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్స్ అన్నారు. జనతా (ఎస్), సోషలిస్టులు, ఇతర వామపక్షాలతో కుదిరిన అవగాహన పెంపొందించడానికి కాంగ్రెస్‌పార్టీ కృషి చేస్తుందని కూడా ఆయన అన్నారు.

లోక్‌సభ రద్దు తర్వాత అధికారంలో ఉన్న శ్రీ చరణ్‌సింగ్ మంత్రివర్గం ఆపద్ధర్మప్రభుత్వంగా కొనసాగడం సరైనదని శ్రీ అర్స్ అన్నారు.

రాజకీయ సుస్థిరత, ఆర్థిక ప్రగతి దేశానికి ఇప్పుడు అవశ్యకమని, అయితే ఒక ప్రభుత్వం ఎక్కువకాలం అధికారంలో కొనసాగడం రాజకీయ సుస్థిరతగ తరచూ పొరపాటు పడుతుంటారని ఆయన చెప్పారు.

వ్యక్తిపూజాతత్త్వానికి దాసోహం అనడం, నిరంకుశ ప్రభుత్వాని మళ్ళీ నెత్తి కెక్కించడం, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ సమాజ కోవడం, కలుపలను తాకట్టుపెట్టి, నిస్సహాయస్థితికి దిగజారడం, కర్మ సిద్ధాంతంతో రాజీపడి పోవడం—సుస్థిరత అంటే ఇది కాదు శ్రీ అర్స్ అన్నారు.

సమయానుకూలంగా, కాలానుగుణంగా తమకు తగిన ప్రభుత్వాలను ఎన్నుకునే శక్తి ప్రజలలో అంతర్నిహితంగా ఉన్నదనీ, రాజకీయ సుస్థిరత ఈ శక్తినుంచే జనిస్తుందని ఆయన వివరించారు.

భారత జాతీయ కాంగ్రెస్ తన సుదీర్ఘ చరిత్రలో అనేక సమస్యలు ఎదుర్కొన్నదని, ఇప్పుడు మళ్ళీ చరిత్రకూడలిలో పార్టీ నిలిచి ఉన్నదని శ్రీ అర్స్ అన్నారు. వర్తమాన పరిస్థితి అనుగుణంగా పార్టీ కొత్త పుంతలు తొక్కవలసి ఉన్నదని ఆయన సూచించారు.

కాంగ్రెసేతరులందరినీ ఒకే పతాకం క్రిందకు తీసుకురావడానికి కృషి చేయడం తమ ఒక్క దానియైనా, సంఖ్యాబలం ముఖ్యం కాదని, ప్రయోజన పూర్వకమైన, సిద్ధాంతబద్ధమైన ఐక్యతను తాము కోరుతున్నామని కర్ణాటక ముఖ్యమంత్రి అన్నారు.

పీడిత ప్రజలు మైనారిటీల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలిచి ఉన్నదని నిర్ద్వంద్వంగా స్పష్టం చేయాలని, ఐక్యతా ప్రయత్నాల పరితంగా రూపొందే కాంగ్రెస్‌పార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థ పరిధిలో దేశానికి నాయకత్వం సమకూర్చగలగాలని శ్రీ అర్స్ కోరారు. పర్యటనానికి కాంగ్రెస్ దూరంగా ఉండలేదని, దేశ ప్రగతికి పని మిటుగా పని చేయాలని ఆయన అన్నారు.

"సమాజ అభ్యుదయం, సంస్కరణ దిశగా మనం అందరం నిర్భీకంగా, దీక్షతో ముందడుగు వేద్దాం" అని శ్రీ అర్స్ అన్నప్పుడు సభలో సార్వధ్వనులు చెలరేగాయి.

కాంగ్రెస్‌పార్టీ చరిత్రను మార్చిన నిర్ణయాలు బెంగుళూరులో ఇదివరలో జరిగాయని, పదహీనంగా ఉన్న జాతీయ జీవన వాహినిని ప్రజాస్వామ్యం, సోషలిజం మార్గంలో మళ్ళించడానికి అనువుగా నిర్ణయాలు గైకొనేందుకు మళ్ళీ ఇప్పుడు బెంగుళూరులో కాంగ్రెసువాదులు సమావేశమైనారని శ్రీ అర్స్ అన్నారు.

రెండు పదవులు

బెంగుళూరు, సెప్టెంబర్ 12: అధ్యక్ష పదవిని నిర్వహిస్తామని కృష్ణం ఎన్నికలకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహించడం, ఎన్నికలలో పోటాలు సాగించడం ఇప్పుడు తమ తక్షణం ఎదుర్కొన్న సవాలని శ్రీ దేవరాజ అర్స్ అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఏకైక అభ్యర్థిగా ప్రకటించబడిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, ఈ బాధ్యత బరువుతో తాము కృంగిపోతున్నటు అనిపిస్తున్నదని శ్రీ అర్స్ చెప్పారు.

ఎన్నికల వ్యూహం గురించి ప్రస్తావించగా, వ్యూహం దానంతటదే వెలువడుతుందని శ్రీ అర్స్ సమాధాన మిచ్చారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా వైపు చూపిస్తూ, శ్రీ బారువాకు. వ్యూహం బాగా తెలుసును' అని శ్రీ అర్స్ చెప్పారు.

తాము ముఖ్యమంత్రి పదవిని, కాంగ్రెస్ అధ్యక్ష పదవిని నిర్వహిస్తామని శ్రీ అర్స్ అన్నారు. ఆరేడు నెలలుగా కర్ణాటకలో ఉన్నప్పుడు ఏ.సి.సి. అధ్యక్ష పదవిని కూడా నిర్వహించారు. అయితే ఒకరు రెండు పదవులను నిర్వహించరాదని అందువల్ల పార్టీ పదవిని వదులుకోమని అధిష్ఠాన వర్గం ఆదేశించడం, ఆ తరువాత శ్రీ అర్స్ ఏ.సి.సి. అధ్యక్షుని ఎన్నికప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలని పట్టుపట్టడం, అధిష్ఠాన వర్గం నేరే అధ్యక్షుని నియమించి అర్సును బహిష్కరించడం ఇవన్నీ తెలిసినవే.

[illegible] అనుభవం దృష్ట్యా ముందు ముందు జాగ్రత్తగా రెండు పదవులనూ నిర్వహించగలమని నిర్ద్వంద్వంగా ప్రకటించారు. కాంగ్రెస్ కార్యవర్గం ఇందుకు అంగీకరించింది.

ఒకే వ్యక్తి రెండు పదవులు నిర్వహించిన సందర్భాలు ఎన్నో వున్నాయని శ్రీ అర్స్ పక్కన కూచున్నవున్న శ్రీ జాకూవా చెప్పారు.

పండిత జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాని పదవిని, కాంగ్రెస్ అధ్యక్ష పదవిని నిర్వహించారని, శ్రీ ఎస్. నిజలింగప్ప, కాంగ్రెస్ అధ్యక్షుడిగానూ ముఖ్యమంత్రిగానూ కూడా వుండేవారని ఆయన పేర్కొన్నారు.

కర్ణాటక కాంగ్రెస్ విలీనం గురించి ప్రశ్నించగా ఇది కొద్ది రోజులలోనే ఖరారు అవుతుందని, ఏది ఏమైనా ఎన్నికల లోపే ఖరారు అవుతుందని శ్రీ అర్స్ చెప్పారు.

సంక్షేమ హాస్టల్ విద్యార్థుల ఆందోళన

హైదరాబాద్, సెప్టెంబరు 12: అరెస్టయిన విద్యార్థులను విడుదల చేయాలని, బోజన వదుపాయానికి అలవెన్సు పెంచాలని, సస్పెండ్ అయిన విద్యార్థులను తిరిగి హాస్టళ్లలో చేర్చుకోవాలని కోరుతూ [illegible] ఎనిమిది రోజులుగా సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులు జరుపుతున్న ఆందోళన మంగళవారంనాడు కూడా సాగింది.

సెక్రటేరియట్‌ముందు శ్రీ బి. లక్ష్మయ్య శ్రీ శివప్రసాద్ నాయకత్వంలో విద్యార్థులు మధ్యాహ్నం ప్రదర్శన జరిపారు. ఇందువల్ల కొంతసేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది. 54 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసినట్లు విద్యార్థుల కార్యాచరణ సంఘం తెలిపింది.

సాంఘిక సంక్షేమ, హాస్టల్ విద్యార్థుల డిమాండ్లను బలపరుస్తూ, అరెస్టు అయిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర విభాగం కార్యదర్శి శ్రీ సంపత్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు.

పారిశ్రామిక పడి బాలిక మరణం

నెల్లూరు, సెప్టెంబరు 12: [illegible]లోని విద్యాలయంలో చదువుకునే [illegible] 10 ఏండ్ల బాలిక స్కూలుఎదుట ఒక లారీ క్రింద [illegible] సమాదవశాత్తు పడి మరణించింది. ప్రమాదవరుసు పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. బాలిక శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి పరీక్ష నిమిత్తం పంపారు.

ఇందిరకు బ్రిటన్ ప్రముఖుల మద్దతు: థిల్లాన్ ప్రకటన

లండన్, సెప్టెంబరు 12: బ్రిటన్ ప్రముఖులు అనేకమంది శ్రీమతి ఇందిరాగాంధీకి అనుకూలంగా వున్నటు లోక్‌సభ మాజీ సభాపతి, ఇందిరా కాంగ్రెస్ అధిష్ఠానవర్గం సభ్యులు శ్రీ జి. ఎస్. ధిల్లాన్ చెప్పారు.

భారతదేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించగల స్థిరమైన ప్రభుత్వాన్ని ఆమె మాత్రమే ఏర్పరచగలరని తాను అభిప్రాయపడుతున్నటు కనిపిస్తుందని శ్రీ ధిల్లాన్ అన్నారు.

1976 లో ఎమర్జెన్సీ అమలులో వున్న కాలంలో శ్రీ ధిల్లాన్ అంతర పార్లమెంటరీ సంఘం అధ్యక్షుడిగా బ్రిటన్ సందర్శించారు.

ఇప్పుడు కాంగ్రెస్ (ఐ) తరపున లార్డ్ పావుండ్ బాటన్ అంత్యక్రియలకు హాజరు అవడానికి ఇక్కడికి వచ్చారు. ఆయన లార్డ్ చాన్సెలర్ లార్డ్ హైత్, లేబర్ పార్టీ, మాజీ కామన్వెల్త్ పూర్వ సెక్రెటరీ బెర్నాడ్, సర్ ఆర్థర్ బోటంలీ, కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సెక్రెటరీ జనరల్ లార్డ్ నేండర్ ఫీల్డ్ ప్రభృతులను కలుసుకున్నారు.

బేరోనెస్ శ్రీమతి గాంధికి లాగా వున్న హితులు. ఎమర్జెన్సీని కూడా సమర్థించారు. శ్రీమతి గాంధియే భారత దేశానికి ఇప్పుడు అశాజ్యోతి అని శ్రీ ధిల్లాన్‌లో చెప్పారట. ఇప్పుడు బ్రిటన్‌లో శ్రీమతి గాంధిపట నాలా అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని, ఇది తమకు ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కూడా కలిగించిందని శ్రీ ధిల్లాన్ చెప్పారు.

నవంబర్‌లో సమైక్య రైల్వేసమాఖ్య నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: ఇతర ఉద్యోగుల యూనియన్‌లతో సంప్రదింపుల అనంతరం బోనస్ సమస్యపై నవంబర్‌లో సమ్మె జరపాలని అఖిల భారత రైల్వేమెన్స్ ఫెడరేషన్ (ఎ. ఐ. ఆర్. యస్) నిర్ణయించింది.

ఎ. ఐ. ఆర్. యస్. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. పి. జేజే సి. టి. ఐ. నిలేశ్వరిలో మాట్లాడుతూ, ఈ వ్యాప్తంగా ఫెడరేషన్ సభ్యులలో సమ్మె బాలెట్ నిర్వహించిన అనంతరం ఫెడరేషన్ కార్యవర్గం సమ్మె తేదీపై కూడా నిర్ణయం గైకొన్నదని లక్షాలో పదవ తేదీన జరిగే రైల్వే ఉద్యోగుల మహాసభలో ఈ తేదీ ప్రకటిస్తామని చెప్పారు.

బోనస్, సమాన వేతనం అంశాలపై శ్రీ మురార్జీదేశాయ్ వల, ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ ఇదమిద్ధమైన హామీ ఇవ్వలేదని ఆయన అన్నారు.

సమ్మె తేదీపై ఖచ్చితమైన నిర్ణయం గైకొనేందుకు ఆక్టోబరు 10 న సాధారణ సమితి సమావేశం ఏర్పాటుకు శ్రీ చౌజేకు కార్యవర్గం అధికారం ఇచ్చింది. బాలెట్‌లో 92 శాతం సభ్యులు సిరపడికి సమ్మెకు సుముఖత వ్యక్తం చేశారని కార్యవర్గ సమావేశంలో వెల్లడించారు.

సమస్యల పరిష్కారంలో విపరీతమైన జాప్యం కట రైల్వే ఉద్యోగులు ఆందోళన నెడుతున్న విషయం కార్యవర్గం గుర్తించింది.

సంప్రదింపుల ద్వారా పరిష్కారం కుదరాలని ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ కోరుతున్నా, రైల్వే సిబ్బంది కోర్కెల పట ప్రసన్నమైన సుముఖ భావం ఆయన వ్యక్తం చేయనందుకు కార్యవర్గం విచారం వ్యక్తం చేసింది.

సమస్యల పరిష్కారానికి సంప్రదింపులు జరుపవలసిందిగా ఫెడరేషన్ అధ్యక్షుడిని, ప్రధాన కార్యదర్శిని కోరుతూ, ఈ చర్చలు విఫలమైతే చేతులు ముడుచుకు కూర్చోరాదని హెచ్చరించింది.

అక్టోబరు 8 నుంచి ఎస్.ఎస్.సి సప్లిమెంటరీ పరీక్షలు

హైదరాబాద్, సెప్టెంబరు 12 ఎస్. ఎస్. సి. 1979 ఆక్టోబరులో జరగాల్సిన సప్లిమెంటరీ పరీక్షలు వచ్చే నెల 8వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ప్రభుత్వ పరీక్షల బాయింట్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

రోజుకు ఒక పరీక్ష చొప్పున ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి.

చిత్తూరులో నరబలి?

చిత్తూరు, సెప్టెంబరు 12: చిత్తూరులో నిర్మాణంలో ఉన్న ఒక సినిమా హాలు వద్ద ఇద్దరు పిల్లలు వదంతుల వ్యాపింపుతోనో ఆగ్రహోదేశాలతోనో పేలుళ్లకు దాడాపు [illegible] మంది మూక మంగళవారం రాత్రి అధికారులపై దాడి చేసింది. కొద్దిరోజుల క్రితం ఆ ప్రదేశానికి సమీపాన గుర్తు తెలియని 14 ఏళ్ళ బాలుని శవం కనిపించినట్లు తెలుస్తోంది.

పోలీసులు వెంటనే అక్కడకు వెళ్ళి లాఠీచార్జీ చేసి, భాష్పవాయువు ప్రయోగించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. మూక పోలీసులపై రాళ్ళు రువ్విన సంఘటనలో ఇద్దరు సాయుధ రిజర్వు పోలీసులు గాయపడ్డారు. అయితే లాఠీ చార్జీలోగాని, భాష్పవాయు ప్రయోగం కందర్భాలో గాని ఎవరికీ ప్రాణహాని [illegible] రిగినట్టు తెలియ రాలేదు.

గతరాత్రి జరిగిన సంఘటనలకు నిరసనగా స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థులు [illegible] పాల్గొనలేదు.

చిత్తూరు పట్టణంలో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదనీ, ఈ పరిస్థితి [illegible] తోసిపుచ్చలేమనీ, ఇప్పుడు [illegible] ఉన్నదనీ, ఇదివరకు సంఘటనలేవీ జరగలేదనీ పోలీసులు తెలియజేశారు.

పుత్ర హత్య

అవురంగాబాద్ (టీపూర్), సెప్టెంబరు 12 పొద్దులు దాటిన అగ్రహోదేశాలతో రు. 600 కోసం ఒక తల్లి తన బిడ్డను [illegible] చంపిన సంఘటన జరిగిందిక్కడ.

అవురంగాబాద్ కు చెంది కర్మా గ్రామ [illegible] ఒక ఇల్లాలు ఆరువందల రూపాయల నోటును బీర్వాలో పెట్టగా, ఆమె అజాగ్రత్త వలన అది ఆమె తనయుడి కంటపడ్డాయి. చిన్నతనం వలన అవేవో కాగితాలనుకుని ఆ చిన్నవాడు వాటిని తగలబెట్టాడు. ఇది చూసి ఆ ఇల్లాలు, కోపావేశంలో చావితక తన్నింది. ఆ దెబ్బలతో ఆ పిలవాడు అక్కడి కక్కడే మరణించాడు.

న్యాయంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు: పార్టీలతో చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: ఎన్నికలసంఘం ఆధ్వర్యంలో నేడిక్కడ జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో, లోక్‌సభ మధ్యంతర ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరిగేటు చూచేందుకు చేయదగు ఏర్పాటు గురించి చర్చించారు.

ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎస్. ఎల్. శకధర్ ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి జాతీయ, ప్రాంతీయ పార్టీల ప్రతినిధులు గుర్తింపబడిన ఇతర పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ యల్. కె. అడ్వాని, శ్రీ హెచ్. ఎం. పటేల్, (జనతా), శ్రీ జె. పి. గోయల్ (జనతా ఎస్.) శ్రీ అంతూలే, శ్రీ పి.వి. నరసింహారావు (ఇం. కాం.) శ్రీ జ.కె. విజు (కాం), శ్రీ నంబూద్రిపాడ్, శ్రీ సమర్ ముఖర్జీ, (సి. పి. ఎం.), శ్రీ భూపేష్ గుప్తా, (సి. పి. ఐ.) సమావేశానికి వచ్చిన వారిలో ఉన్నారు.

రాజకీయ పార్టీలు ప్రచార ఖర్చులు, ఎన్నికల ఖర్చులు, ఎన్నికలు సంబంధించి ఎలెక్షన్ కమీషన్ ప్రవేశపెట్టదలచిన పద్ధతులను గురించి ఈ సమావేశంలో చర్చించారు.

ఎన్నికల ఖర్చుల గురించి పరిమితి [illegible] రాజకీయ పార్టీలు అభిప్రాయం [illegible] ఎలెక్షన్ కమీషన్-పాలుపంచుకోవాలో తెలుస్తున్నది.

మంజూరు కాకపోతే నా రాయలసీమకు శ్రీశైలం నీటి మళ్లింపు పనులు

హైదరాబాదు, సెప్టెంబర్ 12: చేటన్, ఉపకాలువల నిర్మాణం వచ్చే ఏడాది రాయలసీమకు శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నీళ్ళను తీసుకోవడానికి కేంద్రం అనుమతి ఇంకా లభించనప్పటికీ, కుడికాలువ నిర్మాణం పనులను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది.

శ్రీశైలం రిజర్వాయర్‌లో వచ్చే ఏడాది జూన్ నాటికి నీటిమట్టం పూర్తి రిజర్వాయర్ స్థాయికి పెరగనున్న దృష్ట్యా, అప్పుడు కాలువ నిర్మాణం కుదుపుతుందనే భావంతో కేంద్రం అనుమతి లభించక ముందే మూడు కోట 78 లక్షల రూపాయల వ్యయంతో రిజర్వాయర్ ఉపకాలువ నిర్మాణం, హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం చేపట్టారు. మూడున్నర కిలోమీటర పొడవుండే ఈ ఉపకాలువలో తొమ్మిది విభాగాలు వుంటాయి.

శ్రీశైలం కుడికాలువ కోసం హెడ్ రెగ్యులేటర్‌లో చర్చించారు.

ఎన్నికల ఖర్చుల గురించి [illegible] రాజకీయ పార్టీలు అభిప్రాయం [illegible] ఎలెక్షన్ కమీషన్-పాలుపంచుకోవాలో తెలుస్తున్నది.

సారా లైసెన్సులపై రిట్

ఆంధ్రప్రభ బ్యూరో చీఫ్ రిపోర్టర్

హైదరాబాదు, సెప్టెంబరు 12: ఖమ్మం జిల్లాలోని పెద్దాపురం కులాలు నివసించే పోటలో సారా లైసెన్సులు ఇవ్వడానికి వేలం వేయటమ్మరు, పెద్దాపురం బాలివారు తప్ప తక్కిన వారు పాల్గొనవాడని ప్రభుత్వం నిబంధనలు తయారు చేసినా, వాటిని పాటించటం లేదని, భద్రాచలంకు చెందిన శ్రీమంత వాలిరామలింగేశ్వరరావు మరి ఇద్దరు దాఖలు చేసిన రిట్టును, హైకోర్టు నేడు పరిశీలించింది. ఖమ్మం జిల్లా ఎక్సైజ్ కలెక్టరుకూ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు [illegible] తు. చ. తప్పక పాటించాలని వ్యాయమూర్తి శ్రీ కోకా రామచంద్రరావు ఆదేశించారు.

ఖమ్మం జిల్లాలోని అయిదు తాలూకాలలో సుమారు నాల్గు వందల పైన పెద్దలకు సారా లైసెన్సులు ఇచ్చే నిమిత్తం లక్షను జరిగాయని అంచనా వేశారు. 1975 లో సారా లైసెన్సులకు సంబంధించిన నిబంధనలను సవరిస్తూ ప్రభుత్వం, షెడ్యూల్డ్ ఏరియాలలో లైసెన్సులు షెడ్యూల్డు తెగలకే ఇవ్వాలని నియమం పెట్టింది. అయితే వేలం వేస్తున్నప్పుడు ఇతరులు కూడా పాల్గొంటున్నారని, అది నియమాలకు విరుద్ధం అని పిటిషనర వాదన.

"జనతా రాజకీయ పార్టీయే కాదు"

బెంగుళూరు, సెప్టెంబరు 12: వాస్తవానికి జనతాపార్టీ రాజకీయపార్టీ యే కాదని, ఎమర్జెన్సీని, ఇందిర, సంజయ్‌గాంధీని వ్యతిరేకించి ఏర్పడిన కూటమి మాత్రమేనని శ్రీ అర్స్ తమ స్వాగతోపన్యాసంలో చెప్పారు.

జనతాపార్టీ తన లక్ష్య సాధనలో విఫలమైందని, దేశం ఆశలను కూడా అడియాసలు చేసిందని అంటూ, ఏ వ్యక్తి అయినా వర్గం అయినా స్వయంకృతం ఫలితాలు అనుభవించక తప్పదని శ్రీ అర్స్ అన్నారు.

జనతాగా ఏకమైన శక్తులలో ఉన్న అంతర్గత వైరుధ్యం దృష్ట్యా ఇంతకుమించి ఆశించి ప్రయోజనంలేదని ఆయన వ్యాఖ్యానించారు.

శ్రీ నగర్‌లో రాష్ట్రపతికి స్వాగతం ఓహిష్కరణ

శ్రీనగర్, సెప్టెంబర్ 12: రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి మీరాన బలానికి చెందిన ప్రత్యేక విమానంలో [illegible] ఉదయం యిక్కడకు వచ్చారు. విమానాశ్రయంలో స్వాగత కార్యక్రమాన్ని ఇనతా అసనసభా పక్షం బహిష్కరించింది. ఇటీవల కేంద్రంలో ప్రభుత్వాన్ని [illegible] చేసేందుకు శ్రీ జగజీవన్ రామ్‌కు యివ్వడానికి రాష్ట్రపతి నిరాకరించినదానికి నిరసనగా వారిని చేశారు.

రాష్ట్రపతి కారులో విమానాశ్రయం నుండి పట్టణానికి [illegible] తుండగా ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

శ్రీ సంజీవ రెడ్డి రాష్ట్ర పరిగా యిక్కడకు రావడం యిది రెండవసారి. ఆయన ఐదురోజులు వుంటారు.

ఈరన్నకు బెదరింపు లేఖ

ఆంధ్రప్రభ ప్రతినిధి

హైదరాబాదు, సెప్టెంబర్ 12: శాసనసభ్యుడు శ్రీ ఎం. ఈరన్న తమకు గుప్తలేఖ రాయగా ఉత్తరాల వ్రాస్తున్నట్లు ముఖ్యమంత్రికి ఆయన లేఖ వ్రాశారు. "అనవసర విషయాలలో జోక్యం చేసుకుంటున్నావనే నెపంతో [illegible] అడ్డు లేకుండా చేస్తామని బెదిరింపులు వస్తున్నాయని శ్రీ ఈరన్న యిచ్చిన ఫిర్యాదు 'పోలీస్ స్టేట్' ప్రతిని ఆయన విలేకరులకు అందజేశారు.

ముఖ్యమంత్రికి చేసిన విజ్ఞప్తి నా లేఖను అఖిల భారత కాంగ్రెస్ (ఐ) పక్షం అధ్యక్షులకు, సి. బి. ఐ. కీ, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు, కర్నూలు జిల్లా కలెక్టరు పోలీస్ సూపరింటెండెంట్‌కు పంపారు. తాము ప్రజాహిత కార్యక్రమాల పట్ల కీటుని వారు తమను అంతం చేయాలన్న కుంటున్నట్టు శ్రీ ఈరన్న తెలియ చేశారు.

ఆస్ట్రేలియా 390 పరుగులకు ఆలౌట్

[illegible], సెప్టెంబరు 12: [illegible] ఆస్ట్రేలియా జట్టు మధ్యలో జరుగుతున్న టెస్టులో [illegible] ఇండియా రెండవ రోజు ఆట ముగిసేటప్పటికి భారత జట్టు వికెట్ నష్టానికి 80 పరుగులు తీసింది. బాలా 26 పరుగులతో [illegible] అవుటయ్యారు. జట్టు కెప్టెన్ గవాస్కర్ 44 పరుగులతో [illegible] ఒక పరుగు చేయకుండా [illegible] చేస్తున్నారు.

ఆస్ట్రేలియా జట్టు ఆస్ట్రేలియా జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 390 పరుగులకు ఆలౌట్ అయింది. బార్డర్ 162 పరుగులు చేశాడు. కపిల్ దేవ్ మ్యాచ్ 'సెంచరీ' చేసి అవుటయ్యాడు. తరువాత వచ్చిన ఆటగాళ్లలో ఏ ఒక్కరూ 20 కి పైగా పరుగులు చేయలేక పోయారు. దిలీప్ దోషి తొలి టెస్టు మ్యాచ్‌లో 6 వికెట్లు పడగొట్టడం విశేషం. కపిల్ దేవ్ రెండు వికెట్లు కైవసం చేసుకున్నాడు. సెంచరీ బాదిన ఒక వికెట్ పడగొట్టాడు.

ప్రధాన మంత్రి [illegible] ధరణా: శుక్లా ప్రభృతులపై [illegible]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12 [illegible] ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ నివాసం వద్ద నిషేధాజ్ఞను ధిక్కరించి, నినాదాలు చేసిన 81 మంది కాంగ్రెస్ (ఐ) వారు అరెస్టయినారు. వీరు సకే చామంతి తెర్పాన్ని బర్తరఫ్ చేయాలని కోరుతున్నారు.

అరెస్టయినవారిలో మాజీ కేంద్ర మంత్రి శ్రీ వి. సి. శుక్లా, శ్రీయుతులు శివదాన సింగ్ సోలంకీ, అర్జున్ సింగ్ ప్రభృతులు వున్నారు.

వీరు ప్రధాని శ్రీ చరణ్‌సింగ్‌ను కలుసుకుని 45 నిముషాలు మాట్లాడారు. అంతకు [illegible]

ఒరిస్సా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

భువనేశ్వర్, సెప్టెంబరు 12: [illegible] రత్నాకర్ రాయ్ ప్రభుత్వంపై [illegible] ప్రతిపాదించిన రెండు అవిశ్వాస తీర్మానాలను ఒరిస్సా శాసనసభాస్పీకర్ అనుమతించారు.

[illegible] వాయకుడు శ్రీ ప్రహరాజ్ (కాంగ్రెస్ (ఐ)) వాయకుడు [illegible] బృందం [illegible] వాయకుడు తీర్మానాలు ప్రతిపాదించారు. (జనతా (లోక్ దళ్) సభ్యులు, కాంగ్రెస్ (ఐ) సభ్యులు — తీర్మానాలను [illegible] బలపరిచారు.

[illegible] కాంగ్రెస్ సభ్యులు, ఒరిస్సా [illegible] సభ్యులు [illegible] తీర్మానాలు [illegible] బలపరచలేదు.

[illegible] ప్రభుత్వం [illegible] ఎలాంటి [illegible] రేమోనాని [illegible] మంత్రి శ్రీ [illegible] [illegible] శ్రీ [illegible] [illegible] కోరారు.

[illegible] తీర్మానాలు [illegible] తిరస్కరించి [illegible] ఆధిక్యత [illegible] అధికారపక్షం [illegible] సభ్యులు పార్శ్వధ్వనులు చేశారు.

శ్రీ విజయా తిరిగిరాక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: [illegible] వ్యవహారాల [illegible] శ్రీ జి. ఎస్. [illegible] హవానా నుండి యిక్కడకు తిరిగివచ్చారు.

ఎ. డి. యం. కె తో పొత్తు: అర్సు విశ్వాసం

బెంగుళూరు, సెప్టెంబరు 12: వచ్చే మధ్యంతర ఎన్నికలలో అన్నా డి.ఎం.కె.తో పొత్తు కుదుర్చుకోవడం సాధ్యమైతే తాను విశ్వసిస్తున్నట్టు కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్సు చెప్పారు.

"కాంగ్రెస్, జనతా (యస్) ఘటనలో కలవడానికి కమ్యూనిస్టులకు అభ్యంతరం వుండబోదని. కొందరు వామపక్షీయులు, సోషలిస్టులు కూడా చేరవచ్చునని ఆయన విలేకరులతో అన్నారు. ఆకాలిదళ్ నాయకులతో ఇంకా తాను చర్చించలేదని ఆయన తెలిపారు.

15, 16 తేదీలలో పెరియార్ రామస్వామి నాయకుడి శత జయంతి ఉత్సవాలలో పాల్గొనడానికి తాను మద్రాసు వెళ్తున్నామని అప్పుడు అన్నా డి.ఎం.కె. నాయకులను బస్తీంచగలనని శ్రీ అర్సు అన్నారు.

డి.ఎం.కె. నాయకులలో కూడా మాట్లాడతారా అని విలేకరులు ప్రశ్నించగా ఉభయపక్షాలతో ఎలా చర్చించగలను? అని ఆయన అడిగారు. "అన్నా డి.ఎం.కె. తోటే నా స్నేహం. రెండు డి.ఎం.కె. లు ఏకమైతే నేను చెప్పేదేమీ లేదు" అని శ్రీ అర్సు అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, తాము ఎప్పుడూ ఆర్థిక కార్యక్రమాలకే ప్రాధాన్య మిచ్చామని శ్రీ అర్సు చెప్పారు.

14 నఆర్.టి.సి. సిబ్బంది సమ్మె

హైదరాబాదు, సెప్టెంబరు 12 తమ కోర్కెల సాధనకై ఈనెల 14 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయనున్నట్టు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎంప్లాయీస్ యూనియన్ నేడు జరిగిన అత్యవసర సమావేశంలో నిర్ణయించింది.

రవాణాశాఖమంత్రి శ్రీ ఎ. వెంకటరెడ్డి కార్యాలయంలో ఈనెల 12న తేదీన జరిగిన సుదీర్ఘ సమావేశంలో యూనియన్ ప్రతినిధి బృందం ప్రస్తావించిన విషయాలపై మంత్రి అనుకూలంగా సమాధానం ఇచ్చకపోవటంలో ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ ఈ నిర్ణయం గైకొన్నది.

ఎంతో కాలంగా యాజమాన్యం వారు, రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కారంగా ఉంచాయని, వివాదాన్ని పరిష్కరించటానికి గడ చర్చలు ఫలించకోవడం, అందువేత ప్రయోజనాలందరూ తమ సమ్మెకు సుముఖత ఇవ్వనందిగా ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ ఆర్. సి. రంగారావు అధ్యక్షులు పేర్కొన్నారు.

సమ్మెకు సంసిద్ధం కావలసిందిగాను, ప్రభుత్వం — యాజమాన్యం ప్రదర్శిక కార్యక్రమాలకు దీనుకొంటుందేమోనని భయపడవలదని ఆయన సిబ్బందికి పిలుపు ఇచ్చారు.

సిక్కిం అసెంబ్లీ ఎన్నికల కార్యక్రమం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: సిక్కిం అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల నామినేషన్లు ఈనెల 19వ తేదీ వరకు స్వీకరించడానికి ఎన్నికల కమీషన్ నిర్ణయించింది.

ఈనెల 20వ తేదీన నామినేషన్ పరిశీలన జరుగుతుంది. నామినేషన్ ఉపసంహరణకు ఈనెల 22.

[illegible] పోలింగు [illegible] పోలింగు [illegible] పోలింగు [illegible] ఎన్నికల [illegible] పోలింగు [illegible] ఎన్నికల [illegible] పోలింగు [illegible] ఎన్నికల

గంటల పంచాంగం

1979 సెప్టెంబర్ 18 గురువారం శ్రీ సిద్ధార్థనామ సంవత్సర భాద్రపద బహుళ అష్టమి రా. 12—01, రోహిణి ఉ. 6—13, వర్జ్యం ప. 12—06 ం 1—47 కు.

1979 సెప్టెంబర్ 14 శుక్రవారం బహుళ నవమి రా. 1—05, మృగశిర ఉ. 7—24, వర్జ్యం సా. 4—28 ం 6—12 కు.

శివశంకర శతకప్రకాశిక
సంపాదకులు
(1938 నుండి 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేరు! యెవరెవరిని
నెరవర యుత్సాహపరుచు నీ నామంబు కదా!
నోరులకు నిది పేరుకదే!
సరాయణాలు మోక్ష ధర్మప్రతిమలిల్కెన్.
(మహాభారతము)

స్థాపకులు: కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావు, శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు

అసమంజసం

శ్రీమతి గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఆమె కుమారుడు శ్రీ సంజయ్ గాంధీ ఒక మోటారు ఫాక్టరీ పెట్టి విమర్శ నెగ్గలేకపోయారు. ప్రపంచంలో ఎక్కడయినా వ్యాపారాలు విజయవంతం కావచ్చు, కాకపోవచ్చు. ఇదేమీ చెప్పుకోతగిన విశేషం కాదు. వ్యాపారాలని నెలకొల్పినవారు నష్టపోవటం కూడా ఎప్పుడు జరిగే పనికాదు. ప్రభుత్వ రంగం వ్యాపారాలు కొన్ని అయినా సమర్థవంతంగా, లాభసాటిగా నడవకపోవటం అన్నది అందరూ ఏనించే యదార్థమే. "అవ్యవస్థ పరిక్రమలుగా పేర్కొనబడే వి రెండు రంగాలలో నూటికి ఎనభై శాతం నడిపేబాధ్యత ప్రభుత్వం తీసుకోవటం పరిపాటి అయింది. ఆంటే, నష్టాలని ప్రవచించే కాలం ప్రజలు భరిస్తారన్న మాట. శ్రీ సంజయ్ గాంధీ స్థాపించిన "మారుతి" మోటారు కారు సంస్థమీద పెట్టుబడి చాలా జరిగినా, ఉత్పత్తికి పోటీ దయ్యాలి.

సంబంధించినంతవరకూ ఫలితం ఇంతమేరకు శూన్యమే అని పిస్తుంది. కొన్ని కోట్ల రూపాయల పెట్టుబడితో నెలకొనిన ఒక కర్మాగారం పొందుకు ఇలా నడవకి రాకుండా పోయిందో తెలుసుకునే బాధ్యత అధికారుల మీద ఉంటుంది. శ్రీమతి గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు, ఆమె స్వయంగా కాకపోయినా ఆమె కొడుకు కోసం నిబంధన అని అతిక్రమించి వ్యవహరించి ఉండవచ్చు. ఇటువంటి అతిక్రమణ ఎంతవరకు జరిగిందో నిర్ధారణ చెయ్యాలి. శ్రీ గాంధీ తమతో వ్యాపార సంబంధాలు ఉన్నవారిపట్ల అహంకారంతో నడుచుకుని ఉండవచ్చు. ఆ విధంగా ప్రవర్తించి ఆయన కూడా చట్టాలని దాటి వెళ్ళి ఉండవచ్చు. దానికి ఆయన చట్టాల పరిధిలో బాధ్యుడు కాకపోవచ్చు. భారతదేశంలో ఎందరో రాజకీయ వాదులు అవినీతి పక్షపాతం ఆరోపణలకు గురి అయ్యారు. ఇంకా అవుతున్నారు. శ్రీయుతులు బిజు పట్నాయక్, మాలవీయా, కరుణానిధి మొదలయినవారు విచారణలకు గురి అయి ఎత్తుకొంతి ఇండినకే పాత్రులయ్యారు. వీరందరినీ పదిలి శ్రీమతి గాంధీని ఆమె కుమారుడి విషయం ఎన్నడూ ఇలా పాలుగొనకుండా చెయ్యటానికి ప్రయత్నాలు జరపటం సమంజసంగా తోచదు. అనేకులు ఇటువంటి ప్రయత్నాలు జరుగుతున్నాయో లేదో తెలియదు. కాని వదంతులు షడ్డ సూచనలు వెలువడుతున్నాయి. కనుక ఈ అభిప్రాయాన్ని ప్రకటించవలసి వస్తోంది. అసత్యప్రచారంలో శ్రీమతి గాంధీ కూడా ఇతర రాజకీయ వాదులకి తీసిపోని విధంలో ప్రవర్తించినా ఆమె తమ ప్రయోజనాలకోసం ఎంతో గొప్ప చరిత్రకల ఒక రాజకీయ పక్షాన్ని చీలగొట్టివేసి, ఈ దేశంలో పార్టీమే దురీ పద్ధతి ప్రజాస్వామికి పెద్ద దెబ్బతీసినా అవటం ఎన్నికలలో ప్రజలు గొనేందుకు అర్హతలేదని నిర్ణయించటానికి సరిపోదు. ప్రజాస్వామ్యవాదులు తాము నమ్మిన వ్యవసమీద నమ్మకంలేనివారిని కొన్ని నియమాలని అనుసరించే చాలా జరిగినా, ఉత్పత్తికి పోటీ దయ్యాలి.

అమెరికాలో నాటు ఎరువులపట్ల పెరుగుతున్న మోజు

ఇండియాలో రైతులు ఇటీవలి కాలంలో రసాయనిక ఎరువులను ఇష్టానుసారం వినియోగిస్తున్నప్పటికీ నత్రజని, (కంపోస్టు) పేడవంటి స్థానిక ఎరువులను విస్మరించటం జరగలేదు.

ఇలా కంపోస్టు, పేడ వంటి నాటి ఎరువుగా ఉపయోగించి చేసే వ్యవసాయాన్ని "ఆర్గనిక్ ఫార్మింగ్" అంటారు. ఇది అనాదిగా వస్తున్న పద్ధతి. రసాయనిక ఎరువుల వినియోగం ద్వారా వ్యవసాయ వైవిధ్యం సాధించిన అమెరికన్ కర్షకులు సైతం ఎరువుల వాడకంలో నేడు తమ పూర్వీకుల పద్ధతులు ఆకర్షితులవుతున్నారు. ఆ పద్ధతిని "సాయిల్ కల్చర్" అంటారు.

రసాయనిక ఎరువులను అవసరమైనంత వరకే వాడే విధానాన్ని "ఇక్—ఫార్మింగ్" అంటారు. 'ఇక్' అంటే ఇకలాజికల్ అని అర్థం. అమెరికాలో బహుశా 50,000 మంది రైతులు మాత్రమే ఈ పద్ధతి అనుసరిస్తున్నారు నేలలో అధిక స్థాయిలో జీవపదార్థాన్ని ఏర్పరచటంమీద ఈ సేద్యపద్ధతి ఆధారపడి ఉన్నది. నూడు లేకఅయిదు శాతం జీవ పదార్థం నేలలో ఉండాలి. ఈ పదార్థం తగినంతగా ఉన్ననేలలు అధిక స్థాయిలో నీటిని నిల్వ చేసుకొని గలవు నేల కోత తక్కువగా ఉంటుంది. సేద్యానికి సులువుగా ఉంటుంది. అంతే కాకుండా ఈ పద్ధతి ద్వారా పండించే ధాన్యం కూరగాయలు రసాయన పోర పంటలలో పోషక పదార్థాలు అధికంగా ఉంటాయి. ఈ పంటలకు నత్రజని, భాస్వరం, పొటాషియం అధిక ప్రమాణంలో వాడనవసిన పని లేదు. ఇటీ రసాయనాలను అధికంగా వాడినట్లయితే పంట దిగుబడి తగ్గుతుందే గాని వాటిలో పోషక పదార్థాలు తగ్గిపోతాయి. తెగుళ్ళు, మందులు కలుపు మొక్కల పారణ మందులు అధికంగా వాడినట్లయితే పంట మొక్కలలోనే నెమ్మదికో ఆర్గనిజమ్స్ పనికి రాకుండా తయారవుతుంది. అందువల్ల సహజ ఎరువులు వాడే నేలలో సత్వనను మొక్కలు తగినంతగా గ్రహించవలసిన్నే.

"మేము నేలకు సత్వను సేస్తున్నాము. నేల మొక్కలను బలంగా పెంచుతున్నది" అని నాటు ఎరువులు వాడే రైతులు అంటారు. కాగా, రసాయనిక ఎరువులు వాడే రైతుల దోరణి వేరు. "మొక్కలను ఉత్పత్తిచేయటమే నేల చేయవలసిన పని. రసాయనిక ఎరువులు మొక్కలను "పెంచుతాయి" అని అంటారు. ఇందులో నేలపాత్రతో భూమికి తక్కువ. అర్గానిక్ రైతులు కార్బన్‌డైఆక్సైడ్ పదార్థం దేన్నయినా వాడవచ్చు. పశువుల పేడ పిటిలో ప్రధానమైనది. మురుగు పదార్థాన్ని కూడా ఉపయోగించవచ్చు. కానీ, రై, సీలి సెనర వంటి ఆకు ఎరువులు మరింత శ్రేష్ఠమైనవి.

అమెరికాలో అర్గానిక్ కర్షకుడు 80 హెక్టారు మొదలు 280 హెక్టారులో పశువులను కూడా పెంచుతాడు. ఆకు ఎరువుల కోసం అల్ఫాల్ఫా లేక కాయ ధాన్యాలనిచ్చే కావర్స్ పండిస్తాడు. కలుపుమొక్కలను సేద్యం ద్వారా నివారిస్తాడు. మందులు ఉపయోగించడు. మొక్క బాగా నేయటానికి ముందుగానే నాటుఎరువు వేస్తాడు. ఒక్కొక్క హెక్టారుకి 22 మొదలు 38 టన్నులు దాకా ఎరువు వేస్తాడు.

ఈ రకం నాటువ్యవసాయంలో కూడా రైతు ఆధునిక సేద్యపు పరికరాలు ఉపయోగించుకొన వచ్చు. కంపోస్టు తయారీకి కొత్త పద్ధతులు వచ్చాయి. నాటు ఎరువులు నేలలో నేయటానికి కూడా యంత్రాలను ఉపయోగించుకొంటున్నారు.

సాధారణంగా అమెరికన్ వ్యవసాయ క్షేత్రాలలో మోర్ట్ బార్డ్ నాగలి వాడతారు. కాని నాటు ఎరువులు వేసే రైతు చిజల్ నాగలి, అప్‌సెట్ డిస్కూ దుతున్నాడు. ఈ కొర్ర నాగళ్ళు ఆకు ఎరువులను బాగా నేలలోకి చొప్పించగలవు. ఈ నాగళ్ళతో సేద్యం చేసినట్లయితే నేల కోతను రగ్గించవచ్చు.

నాటు ఎరువులు వాడే రైతులు కోంటెగుళ్ళకు తట్టుకోగల ధాన్యపు పంగడలను అభివృద్ధి పరచటం అవసరం, కందుల కోసం పంటల రకాలను రూపొందించటంలో నిరంతర పరిశోధనలు జరగాలి. ఏ యేటికాయేడు పంటల మార్పిడి కూడా అవసరం.

బయోలాజికల్ ప్రక్రియల ద్వారా తెగుళ్ళ నిరోధానికి నిరంతర కృషి జరుగుతున్నది. కందుల కోసం సీరాసైట్ క్రిములను ఉపయోగిస్తున్నారు.

అల్ఫాల్ఫా గడ్డికి పశోక వీవిల్ అనే ఒక క్రిమి నివారణకు చిన్న తేనెటీగలను ప్రయోగిస్తున్నారు. అమెరికా మధ్య పశ్చిమ ప్రాంత వ్యవసాయ క్షేత్రాలలో ఈ ప్రయోగం విజయవంతమైంది.

పచ్చి పంటకు పశోక తెగుళ్ళు అవసరం. వీటి నివారణకు ఉపయోగించినంత క్రిమి మందులను మరే పంటలకూ వాడటం లేదు. ఇప్పుడు ప్రత్తి, తెగుళ్ళ నివారణకు కూడా బయోలాజికల్ ప్రక్రియను ప్రయోగిస్తున్నారు. రసాయనిక అవుషధాలకు కూడా ప్రత్తి తెగుళ్ళు ఎదురు తిరుగుతున్నాయి. పైర్ట్రాయిడ్ అనే క్రిమినాశకం కృత్రిమంగా సృష్టించి ప్రత్తి తెగుళ్ళపై విజయవంతంగా ప్రయోగిస్తున్నారు.

ప్రస్తుతం అమెరికాలో విష పదార్థం తక్కువగా ఉండే క్రిమి సంహారక ఔషధాలను తయారు చేస్తున్నారు. వీటిలో ఒకటి బాసిలస్ తరింగిన్సిస్. ఇది పలు జాతి తెగుళ్ళను గుడ్డు దశలోనే నివారించగలదు. బాక్టీరియల్ ప్రక్రియ ద్వారా తెగుళ్ళను నివారించటం మరొక ఇలాంటిదైన పద్ధతి.

రసాయనిక పద్ధతులకు బదులు, బయోలాజికల్ పద్ధతుల ద్వారా పంట తెగుళ్ళను నివారించాలన్న ఉద్యమం నేడు అమెరికాలో బలపడుతున్నది. రసాయనిక పదార్థాలను వాడే రైతులు ఎంత సంపాదిస్తున్నారో, నాటు ఎరువులు వాడే రైతులు కూడా అంతే సంపాదిస్తున్నారని సెంట్ లూయిలోని వాషింగ్టన్ యూనివర్సిటీ నివేదికలు జరిపిన ఒక సర్వేలో వెల్లడి ద్వారా తేలింది. అయితే ఒక్కటి మాత్రం ఉన్నది. అర్గానిక్ రైతు చేసే సేద్యం పరిమితమైనది. రసాయనిక పదార్థాలు వాడే రైతులు ఎంత పెద్ద వ్యవసాయ క్షేత్రంలో నైనా సేద్యం చేయ గలరు.

ఏమైనా, అమెరికాలో ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాల పట్ల, మోజు పెరుగుతున్నది. ప్రపంచంలో ఆహార సరఫరాకు పెరుగుతున్న డిమాండ్‌ను రసాయనిక వ్యవసాయ క్షేత్రాల అవసరం ఒక ముందు కూడా ఉన్నప్పటికీ, ఈ క్షేత్రాలలో కూడా రాబోయే రోజుల్లో పద్ధతులను ఉపయోగించాలన్న ఆలోచన నానాటికీ బలపడుతున్నది.

జిన్ లాగ్‌స్‌డన్

మనసినిమాలు

హీరోకి అగ్గిపెట్టె

(రు.10 బహుమతి పొందిన రచన)

హీరోగారు నోట్లో సిగరెట్టు పెట్టుకొని జేబులు తడుముకుంటుంటే అవతలి వ్యక్తి ఎవరో వచ్చి వెలిగిస్తాడు. అని నేను జీవితంలో అడిగితేగాని అగ్గిపెట్టె యివ్వరు.

మల్లాది నాగేశ్వరరావు, బల్కంవరం.

మాటరీ సమస్యా

ఈ క్రింది మా వూరి సమస్య ఎనిమిదారందరికీ ఒక నిల రోజులపాటు ఆంధ్రపత్రిక సంపుతాము. శాకర్యాన్ని బట్టి విజయవాడ — హైదరాబాదు బస్సులలో ఏదో ఒకటి సంచగలము. ఈ సమస్య పోవ్వు కార్యాలయమున మాత్రమే (వారి సంచరాలను.)

భీమవరం

ఎక్కడి నుంచి తుటుపక్కల గ్రామాలకి పరయిన రోడ్ సౌకర్యాలు లేదు.

చందూ రామయ్య, భీమవరం వయా ఇంకొల్లు (సకాశం)

హస్తవరం

మా ఊరిలో ఎన్నో ఇళ్లు ఉన్నాయి కరెంటు లేదు. గ్రంథాలయం సౌకర్యం కూడ లేదు.

ఆకేపాటి. వర్ధనసాదరెడ్డి హస్తవరం. పర్చూరు పోస్టు, రాజంపేట తాలూకా (కడప)

రామవరం

మా ఊరు నుండి పోయే బస్ట్రిట్ బస్‌లు మా ఊరిలో ఆగకుండా పోతూ ఉంటాయి.

సి. యస్. నియంత మరియు టి. శ్రీనివాసులు, రామవరం, కొత్తగూడెం తాలూకా (ఖమ్మం)

వాషింగ్ టన్ సెప్టెంబరు 12: అమెరికాలో వారం రోజుల పర్యటనకు దక్షిణ మా సోమవారం ఇక్కడికి వచ్చారు. మత నాయకుని హోదాలో మాత్రమే దలైలామా ఈ పర్యటన చేస్తున్నారు. అమెరికా విదేశాంగశాఖ అధికారులు ఆయన వచ్చారు.

చిత్రసమీక్ష:

కొత్త కోరలు

శైలజలు చక్కగా చెప్పడంలోనూ, గంభీరమైన పాత్రలను పోషించడంలోనూ మంచి పేరు తెచ్చుకున్న నటీమణి రోజారమణి. శశి మూవీస్ పతాకం క్రింద శశి పిల్మ్, శశిలాల్ తొలిసారి నిర్మించిన "కొత్త కోరలు" చిత్రం నటిగా రోజారమణికి పేరును ద్విగుణీకృతం చేస్తుంది.

చిత్రంలో కథ ఇది: కృష్ణుడి సంపన్న కుటుంబం. లంచరత ఇన్స్పెక్టర్ అనిల్ అంద్రి, మున్సిపల్ అధ్యక్షుడు, మున్సిపల్ వడినలు, చిన్నారి పెళ్లిళ్లు ఉంటున్నారు. మున్సిపల్ వడినలే ముగ్గురు ప్రధానులు. ఇంట్లో సంతోషాలే కోటు, భిక్షల సంతి కూడా పట్టించుకోరు. వారి చెడ్డ మూలంగా పేద్దల్లు పెళ్లిలకు వచ్చిన సంబంధాలు కూడా పోతాయి. ఇంజనీరింగ్ చదువుతున్న కృష్ణుడు, మరో కళాశాలలో చదువుతున్న సరోజకు కయ్యంతో పరిచయం పుడుతుంది. అది పెళ్లిగా వివాహానికి దారి తీస్తుంది. అస్తి అంతస్తు లేనికొత్త కోడలు పట్ల పెద్ద కోడళ్ల నిరసనభావం ప్రకటిస్తారు. తెలివిగల సరోజ, పెద్ద కోడళ్లను తన వైపు త్రిప్పు కొంటుంది. ఇంట్లో వంటా వార్పులు అంతా తానే చూస్తుంది. ఇల్లు అందమ వదనవుతుంది. కృష్ణుడి చదువులకు డబ్బు వెళ్లినప్పుడు ఆ ఇంట్లోకి పెద్ద కోడలు పినతండ్రి బ్రహ్మం ప్రవేశిస్తాడు. సరోజ దగ్గరవుతున్నారం చెవులు పంగ్రహించి డబ్బు కాజేయడానికి, సరోజ పట్ల ఇంట్లో వారికి వున్న నమ్మకాన్ని పోగొట్టడానికి బ్రహ్మం కుట్ర పన్నుతాడు. ఒకరోజు రాత్రి ఎదురింట ఇంట సరోజ ప్రక్కన పడుకొనివున్న దుశ్శాసన బ్రహ్మం ఇంట్లో అందరూ చూస్తారు.

సరోజా రోజారమణి పటన ప్రకటన పరిచయంగా వుంది. పరిశలనలు అదే నటన పరిపక్వంగా అకట్టు కొంటుంది. ఈ చిత్రానికి రోజా రమణి నటనే ప్రాణం పోసింది. కృష్ణగా చంద్రమోహన్, ఇతర పాత్రలలో వంకాయల, రాజశ్రీ, రమాప్రభ, తుమ్మలరావు, మరెన్ అలరించారు. సత్యం బాణలు కూర్చగా తుమ్మలి పాడినపాట శ్రవ్యంగా వుంది. పిలోగ్రఫీ చాలవంగా వుంది. ఆబుల్రి, టీవూరి మాటలు బాగున్నాయి.

వి. హేమాంబరధరరావు, కైకెట్టు, కమిన ఈ చిత్రాని ఈ ప్రాంతంలో త్రిపురేనాల విడుదల కోరాలు.

— టి. ఆర్

లేఖలు

హెచ్చరిక

అయ్యా! రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి, ఉపరాష్ట్రపతి శ్రీ బాబూ జగజీవన్ రామ్ గారు ఇద్దరూ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్నారు. కొన్ని రోజులుగా పత్రికలలో ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న అరాజకీయ పరిస్థితులు, శాంతిభద్రతల సమస్యలు, ఆంధ్రప్రదేశ్ పోలీసుల ప్రవర్తన గురించి ఆ పత్రికలు ప్రచురించిన వార్తలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ పరిస్థితులు ఇలా కొనసాగితే ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు జరగవు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు జరగకపోతే ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నికలు కోరుకుంటున్నార

గ్రామ ప్రజల పరపతికై మరో రు. 800 కోట్లు అవసరం

—మంత్రి అమరనాథరెడ్డి వెల్లడి

శ్రీకాకుళం, సెప్టెంబరు 12: జిల్లాలో గ్రామ ప్రజల పరపతి సౌకర్యాలు పెంచి దిద్దడానికి మరో 800 కోట్ల రూపాయలు కావాలని సహకార శాఖ మంత్రి శ్రీ అమరనాథరెడ్డి వెల్లడించారు.

ఇక్కడ జూబిలీ ఎండిలో ఏర్పాటైన బ్రాంచుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ప్రసంగిస్తూ ప్రస్తుతం గ్రామ ప్రజల పరపతి సౌకర్యానికి మొత్తం వెయ్యికోట్లు అవసరమని ఉండగా సహకార సంస్థలన్నీ తదితర వాణిజ్య బ్యాంకులు 200 కోట్ల రూపాయలు మంజూరు చేశాయని వివరించారు.

సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ తిరుపతి అధ్యక్షత వహించారు. జిల్లాలో సహకార రంగంలో జరుగుతున్న అనేక పథకాలను ఆయన వివరించారు.

చిన్న రైతులకు, బలహీన వర్గాల ప్రజలకు 2వేల మందికి శ్రీ అమరనాథరెడ్డి రు. 30 లక్షల చెక్కులు అందించారు. శ్రీకాకుళం సహకార కేంద్ర బ్యాంకు వారు ఈ బ్రాంచులను నడుపుతున్నారు.

మెస్టా పథకానికి ఆంధ్రా బ్యాంకు వారు మంత్రికి 10 లక్షల రూపాయలను అందజేశారు.

ఇదివరలో సహకార సంస్థలన్నీ ధనవంతులకు తమ ప్రయోజనం కోసం వినియోగించుకునే వారని, ఇప్పుడు పరిస్థితి మారిందని మంత్రి పేర్కొన్నారు.

ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఎడ్లబండ్ల కొనుగోలు నిమిత్తం కొందరికి మంత్రి బ్రాంచులను అందించారు.

విద్యార్థుల ఆగ్రహం

పట్టణంలో ఆగస్టు 25 నుండి హాస్టలు విద్యార్థుల ధరలను పెంచినందుకు ఇక్కడ కళాశాల విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేసారు. కాఫీ కప్పు 35 పైసల నుండి 45 పైసలకు పెంచారు. (స్వ. వి.)



శ్రీమతి గాంధి రాక సందర్భంగా కర్నూలు పట్టణంలో జిల్లా కాంగ్రెసు (ఐ) ఏర్పాటు చేసిన బహిరంగ సభలో శ్రీమతి గాంధి మాట్లాడుతున్నారు పక్కన ప్రముఖ శ్రీ డాక్టర్ చెన్నారెడ్డి

1, 2, 3, పై నాణెముల విడుదల బాగు

బొంబాయి, సెప్టెంబరు 12

అల్యూమినియం — మెగ్నీషియం మిశ్రమంతో తయారయిన 1, 2, 3 పైసా నాణెములు చెల్లుతాయని వాటిని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ బ్యాంకులు, స్టేట్ బ్యాంకులు, రైల్వేలలో స్వీకరిస్తామని రిజర్వ్ బ్యాంకు ప్రకటించింది.

రాష్ట్రంలో ముఖ్యమైన ఆలయాల ఉద్ధరణ

విశాఖపట్టణం, సెప్టెంబరు 12: రాష్ట్రంలోని ముఖ్యమైన పురాతనమైన దేవాలయాలను పునరుద్ధరించడం, కొన్ని దేవస్థానాల్లో మండపాలను నిర్మించడం దేవాదాయ శాఖ చేపట్టిందని, ఆ శాఖ కమిషనర్ శ్రీ చంద్రమౌళిరెడ్డి వెల్లడించారు.

భద్రాచలం ఆలయం జీర్ణోద్ధరణ మరమ్మతులకు రు. 4 లక్షలు, కాళేశ్వరం ఆలయానికి రు. 4 లక్షలు, కోటలింగాలకు రు. 2.5 లక్షలు, ఉమామహేశ్వరం ఆలయానికి రు. 4 లక్షలు వ్యయపరచనున్నట్లు ఆయన చెప్పారు.

ద్వారకా తిరుమలలో రు. 2 లక్షలతో పుష్కరిణిని నిర్మిస్తున్నామని, రు. 3 లక్షలతో కనకదుర్గ ఆలయం వద్ద మరొక మండపం నిర్మాణమవుతున్నదని, రు. 3 4 లక్షలతో శ్రీ శైలంలో కళ్యాణ మండపం నిర్మాణమవుతున్నదని ఆయన తెలిపారు.

తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతినిధులను కలుసుకుని ద్వారా జీర్ణోద్ధరణ పథకం నిర్వర్తింపబడుతున్నదని ఆయన చెప్పారు. వివిధ ఆలయాలకు విగ్రహాలు కేటాయించడం, కేటాయించిన మొత్తము క్రమంగా వినియోగమయ్యేటట్లు చూడటం ఆ పథకం పనులని ఆయన అన్నారు.

సింహాచలం దేవాలయంలో చోరీ కేసు బయటపడిన తరువాతనే 80 శాతం స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అయితే ఆ ఆభరణాలు పూర్వపు రూపంలో దొరకలేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఆలయాల్లో విగ్రహం చోరీ సంఘటనలు తగ్గాయని ఆయన మరో ప్రశ్నకు బదులుగా చెప్పారు.

సంజయ్‌కి కడప స్థానం: ఇందిరకు విజ్ఞప్తి

కడప, సెప్టెంబరు 12

కడప లోకసభ నియోజకవర్గానికి పోటీ అభ్యర్థిగా శ్రీ సంజయ్‌గాంధిని ఎంపిక చేయవలసిందిగా కడపజిల్లా కాంగ్రెస్ (ఐ) పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధిని కోరింది.

శ్రీమతి గాంధి కడప వచ్చినప్పుడు తమ మేలుకు వారు ఆమెకు ఒక మహజరును సమర్పించారు.

విద్యార్థులంతా శ్రీ సంజయ్ గాంధితోనే వస్తే ఆయన పెద్ద మెజారిటీతో గెలుస్తుందేమో చూస్తారని జిల్లా విద్యార్థి కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ వి. హరనాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీనివాసులు ఈ మహజరులో పేర్కొన్నారు.

—:o:—

ఎక్సయిజు సుంకం తగ్గింపు అమలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

కిరసన్, హైస్పీడ్ డీజిల్ చమురులపై ఎక్సయిజు సుంకాన్ని లీటరుకు 7 పైసల తగ్గించాలన్న నిర్ణయాన్ని అమలుచేస్తూ ప్రభుత్వం ఒక ప్రకటన జారీచేసింది. ఇది మంగళవారంనాడు అమలులోకి వచ్చింది.

సమాజంలో భాష పాత్ర: మోటూరి వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 12: భాష ఏ కొందరి సొత్తూ కాదు, అధునిక సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం తెలియజేయడంలో భాష నిర్వహిస్తున్న పాత్ర మూల్యమైనదని ప్రముఖ హిందీ పండితుడు శ్రీ మోటూరి సత్యనారాయణ స్పష్టం చేశారు. "ఆధునిక సమాజంలో భాష నిర్వహిస్తున్న పాత్ర" అనే విషయం మీద మూడురోజుల పాటు జరిగే జాతీయ సదస్సును శ్రీ సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఆయన పై విధంగా అన్నారు. ఈ సదస్సును కేంద్ర హిందీ భాషాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసింది.

సమస్యలు భాషా విధానం రూపొందిస్తున్నా, సాంఘిక చైతన్యం రావాలన్నా భారతీయ భాషలు, శక్తివంతమైన సాధనాలుగా ఉపయోగపడతాయని ఇందుకోసం ఒక భాష బదులు మరియొక భాషలో అంతరాలు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు.

దక్షిణ రాష్ట్రాలలో భాషా సమస్యలు, వైరాలు ఉత్పన్నం కావడానికి రాజకీయవాదులే కారణమని ఆరోపిస్తూ, స్వాతంత్ర్యం సిద్ధించక మునుపు అన్నిరాష్ట్రాలు హిందీని సంధాన భాషగా అంగీకరించాయని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ జి. రాంరెడ్డి అన్నారు.

కొందరు రాజకీయవేత్తల అసంతృప్తి వల బయలుదేరిన ఈ హిందీ వ్యతిరేకవాదం త్వరలో సహజ మరణం పొందక తప్పదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అన్ని భాషలూ సంధాన భాషలుగా అభివృద్ధి చెందే అవకాశం లేనందు వల ఒక భాషనైనా ఆవిధంగా అభివృద్ధి చేయవలసిన బాధ్యత ఉందని శ్రీ రాంరెడి అన్నారు.

ఉర్దూ హిందీ భాషాభివృద్ధి సంస్థ డైరెక్టర్ డాక్టర్ పటోయ్ సభికులకు స్వాగతం చెప్పారు. డాక్టర్ బి. జి. మిశ్రా వందన సమర్పణ చేశారు. (హి.స)

రాష్ట్ర జనతా కాంగ్రెస్ (ఎస్) ప్రారంభ సభల వాయిదా

—కొత్త తేదీ తెలని స్థితి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, సెప్టెంబరు 12: ఈ నెల 13, 14 తేదీలలో గుంటూరులో ప్రారంభోత్సవం జరగవలసి ఉన్న రాష్ట్ర సెక్యులర్ జనతా కమిటీ సభ వాయిదా పడ్డట్టు ముఖ్య నిర్వాహకుడు డాక్టర్ కె. పదాశివరావు ఈ ప్రతినిధికి తెలిపారు.

శ్రీరాజనారాయణ్, శ్రీరవీంద్ర సెప్టెంబరు 20వ తేదీన గుంటూరు వచ్చి మరి పలు సభలను ప్రారంభించడానికి వర్తమానం పంపారని 21వ తేదీ వరకు హైదరాబాదులో కార్యక్రమం ఉందని, ఈ కారణంగా సభ వాయిదా వెయ్యడం జరిగిందని ఆయన తెలిపారు. అంతకు సెప్టెంబరు 20వ రాష్ట్ర వ్యాప్త ప్రదర్శనలు బందీ తలపెట్టబడినందున 20వ గుంటూరు కార్యక్రమం జరగుచుందా లేక మళ్లా వాయిదా పడుతుందా అన్న విషయం యింకా నిర్ణయం కాలేదన్నారు.

లచ్చన్నపై ఒత్తిడి

ఇదిలా ఉండగా శ్రీ గోలు లచ్చన్న ఆంధ్రప్రదేశ్ జనతా ఆలోచన విరమించుకుని సెక్యులర్ జనతాలో చెప్పించడానికి రవీంద్ర రాజనారాయణ కృషి చేస్తున్నట్లు శ్రీ లచ్చన్నను ఈసందర్భంగా ఢిల్లీకి అప్పగించినట్లు కూడా తెలిసింది.

జూనియరు లెక్చరర్ల సంఘం నగర విభాగం

హైదరాబాదు, సెప్టెంబరు 12

ప్రభుత్వ జూనియరు లెక్చరర్ల సంఘం నగర విభాగానికి క్రింది వారు కార్యనిర్వాహక సభ్యులుగా ఏకగ్రీవం ఎన్నికయ్యారు

అధ్యక్షుడు:— శ్రీ ఎం రవి (సికా) కార్యదర్శి—శ్రీ బి కిషన్‌రావు, కోశాధికారి శ్రీ ఎం. ఎస్ సలీంకి, వైస్ ప్రెసిడెంట్—శ్రీ ఎం గోపాల్ రెడ్డి

మారుతీ కేసులో ప్రభుత్వ న్యాయవాది

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:

మారుతీ వ్యవహారంపై విచారణకు ఏర్పడిన ప్రత్యేక కోర్టులో సమర్థవంతమైన న్యాయవాది శ్రీ కార్ ఖండాల్వాలను ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా నియమించడాన్ని శ్రీమతి ఇందిరాగాంధి సవాలు చేశారు.

న్యాయమూర్తి శ్రీ మాంగీలాల్ జైన్ ఆధ్వర్యంలో విచారణ జరుపుతున్న ఈ ప్రత్యేక కోర్టులో శ్రీమతి గాంధి తరపు న్యాయవాది శ్రీ మదన్ భాటియా తన వాదన ప్రారంభిస్తూ శ్రీ ఖండాల్వాలు ఇంతకు పూర్వం షా కమిషన్ విచారణలో పాల్గొన్నందు వల ఆయనను ప్రభుత్వ న్యాయవాదిగా నియమించడం షా కమిషన్ సహకారం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు.

ఇదే న్యాయమంటూ ఒక పని చేస్తే సరిపోదని, అది న్యాయంగా కూడా కనిపించాలని శ్రీ భాటియా తన వాదనలో పేర్కొన్నారు (హి.స.)

—:o:—

ఎ. ఐ. సి. సి. సభ్యులు ఎంతమంది ?

బెంగుళూరు, సెప్టెంబరు 12

కాంగ్రెస్ స్వరస్ట్ ఏర్పాటు చేసిన అఖిల భారత కాంగ్రెస్ ఏ.ఐ.సి.సి. సభ్యుల సమావేశానికి ఎంతమంది హాజరవుతారు? ఎ.ఐ.సి.సి. సభ్యుల సంఖ్య 620 మాత్రమే అయినా, 900 మంది ప్రతినిధులతో సమావేశానికి హాజరు కానున్నట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ తుంగన్ దాసప్ప చెప్పారు

1978 సంవత్సరం చివరికత్వాలనే ఏ.ఐ.సి.సి. సభ్యుల సంఖ్య పెరిగిందా అని ఒక విలేకరి ప్రశ్నించారు. పిలిక్కు ముందు సభ్యులుగా వుండ శ్రీమతి గాంధి పదవి చేపడ దాదాపు 300 మంది ఇప్పుడు బెంగుళూరు సమావేశానికి హాజరు కానున్నారని భావిస్తున్నట్టు శ్రీ దాసప్ప ఇందుకు సమాధానమిచ్చారు

అయితే కాంగ్రెస్ నుంచి శ్రీమతి గాంధి పార్టీలోకి పెద్ద ఎత్తున కాంగ్రెస్ వాదుల వలస ప్రారంభమైనందున అసలు ఎంతమంది హాజరయేది ఎవరూ చెప్పలేరు.

వాపులర్ ఫ్రూవార్లు

మీ బ్రాంచీలలో మాకు నచ్చిన ఇత కొని ఉంచుత బ్రాంచీలుత లాటరీ కూపన్ కూడా జాండండ అదనంగా బహుమతి పొందండి మొత్తం బహుమతుల సంఖ్య 8000

జ్యోతిష్యం

పేరు, తండ్రిపేరు, పండుపేరు, పదునాలుగు రాయండి. వంతరిత్యా పక్షాన్ని శుభలగ్నాన్తంలో వృత్తి, వ్యాపారం, ఉద్యోగం, స్త్రీ సుఖములు, లాటరీ, భేద అధ్యయనం వగైరా 12 నెలల పలితం పంపబడును. రు. 3-25 ప్రపంచవిఖ్యాతయం. భాగం (వి.పి.) బోయ్ వండిట్, పొట్టూరుపేట, గుంటూరు— 1.

ఆపరేషన్ లేకుండానే మూలవ్యాధి నయం చేసుకోండి అద్వితీయమైన ఔషధంతో దురద, బాధ పోగొట్టుకోండి

న్యూయార్కు—వైద్య విజ్ఞాన ప్రపంచం ఒక కొత్త ఔషధాన్ని కనుగొంది. దీనితో మూలవ్యాధి కోసుల్లో అతిశయ సంఖ్యాపులకు ఆపరేషన్ అవసరం లేకుండానే నయమైపోతుంది. ఎంతోమంది వ్యాధి గ్రస్తుల విషయంలో 'అత్యంతాశ్చర్యకరమైన ఫలితాలను' దాక్టర్లు చవిచూడినారు. ఎంతో బాధగా బాధపడుతున్న వారికి కూడా బాధా, దురదా త్వరగా తగ్గిపోయి, చిన్న తిన్న ఉపశమనం నయమై, మొలలు ముడుచుకు పోతున్నాయని అంటున్నారు.

ఈ కొత్త ఔషధం, ప్రిపరేషన్ హెచ్ ఆయింట్‌మెంట్ — మొలలు ముడుచుకుపోయేలా చేసి దురద, మంటలు తుంచి తక్షణం తగ్గించడమే కాక, బాధ చేసే ఎక్కువ బాధ లేకుండా చేసేదనను ఆయింట్మెంట్ చేస్తుంది.

ప్రిపరేషన్ హెచ్ 30 గ్రా., 50 గ్రా. ట్యూబులలో అప్లికేటర్‌తోనూ అన్ని మందుల షాపుల్లోనూ కొనుకోవచ్చు



ఉచితం! మూల వ్యాధి గురించిన సమాచారాన్ని తెలియజేసే ఒక చిన్న పుస్తకం ఉచిత ప్రతిపాదం (25 పైసల స్టాంపులు అవసరం) కోసం ఈ చిరునామాకు వ్రాయండి: డిపార్ట్‌మెంట్ PH— 50B. P. O. బాక్స్ 10138, బొంబాయి-400 001.

212 PH 72 Tel.

శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామివారల దేవస్థానం

శ్రీశైలం — కర్నూలు జిల్లా.

Rc. No. C1/2933/73 dt. 5—9—79

ప్రకటన

"శ్రీమదాంధ్రమహాభాగవత" అనుగ్రంథమును తెలుగుభాషలో ముద్రించుటకు అనుభవము కలిగిన ముద్రణాలయములవి నుండి సీల్డు కొటేషన్లు "కార్యనిర్వహణాధికారి, శ్రీశైల దేవస్థానము, శ్రీశైలంలో 518101, వారికి పేరున 10-10-1979 సాయంకాలము 4 గంటలలోపుగా చేరునట్లు పంపవలయును. అవాటి సాయంకాలము వాలుగు గంటల తర్వాత వచ్చినవి తీసుకుంటబడవు. సదరు కొటేషన్లతో పాటు రా. 500లు ధరావత్తు చెల్లించినట్లు దేవస్థానము వారికి సీరుగాని, డిమాండు డ్రాఫ్టుగాని జతపరచి పంపవలయును. అట్లు ధరావతు రసీదు కాని డిమాండు డ్రాఫ్టుగాని జతపరచి కొటేషన్లు అంగీకరింపబడవు. కొటేషన్లు పరతులు, ముద్రింపవలసిన గ్రంథము యొక్క వివరములు సదరు దేవస్థానం లభించుకు 5— 10— 1979వ తేదీలోపల్ వ్రాసి గాని స్వయముగా వచ్చిగాని పొందవచ్చును. కొటేషన్ల పరతులకు అంగీకరింపబడిన వెంటనే, కొటేషన్లు పంపుక వలసియున్నది.

(సం.) Ch. సూర్యనారాయణమూర్తి,

కార్యనిర్వహణాధికారి.

రాజధాని వార్తలు

బెలూనతో శాస్త్ర పరిశోధనలు

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసర్చ్‌వారు ప్రభుత్వ అణుశక్తి శాఖ సహకారంతో ఇక్కడినుంచి రాష్ట్ర పరికరాలతో 15 బెలూన్లను గాలిలోకి పంపి అవసరమైన శాస్త్ర సమాచారం సేకరిస్తూంది. ఈనెల మొదటి తేదీ, 1980 మే 15తోగా ఈ ప్రయోగాలు జరుగుతాయి.

ఇ. సి. ఇ. ఎల్. వద్ద గల బెలూన్‌లు ప్రయోగ కేంద్రం నుంచి వీటిని ప్రయోగిస్తారు. సర్జికల్ పౌలిథిన్‌తో వీటిని తయారు చేస్తారు. వీటి వ్యాసం 160 అడుగులనుంచి 200 అడుగులదాకా ఉంటుంది. వీటి ఉదజని వాయువుతోనింపి సూర్యోదయసమయంలో ప్రయోగిస్తారు.

70 నేల అడుగుల నుంచి 1,20,000. అడుగుల ఎత్తు వరకూ వీటిని పంపుతారు ఆ ఎత్తున 8 గంటలు ఉంచుతారు. తరువాత వాటిలోని పరికరాలను రంగురంగుల పారాచూట్లతో క్రిందికి దించుతారు. అని హైదరాబాదులు 200 నుంచి 250 మైళ్ళ దూరంలో విశాఖ, హైదరాబాదు, సోలాపూర్ నూర్గంలో ఎక్కడైనా పడవచ్చు.

సి.ఐ.ఎస్.ఎఫ్ మింట్ విభాగం

కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సిబ్బంది సంఘం ఐ. జి. మింట్ యూనిట్ కార్యవర్గ సభ్యులుగా క్రిందివారు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు— శ్రీ పి. జగదీశన్. ఉపాధ్యక్షుడు— శ్రీ బి. కె. నాగేంద్ర, కార్యదర్శి— శ్రీ వి. బి. కె. పిల్లై, సంయుక్త కార్యదర్శి— శ్రీ ఎం. వి. ఎం. మరిత్పన్. కోశాధికారి— శ్రీ అబ్దుల్ సలామ్.

ఉర్దూ నిఘంటువు

ఉర్దూ నుంచి ఉర్దూలో నిఘంటువు తయారు చేయడానికి నగరంలో ఏర్పడిన ఒక సంస్థకి ఇప్పటికే కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ నిధులు కేటాయించింది.

కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ కరన్ సింగ్ నిన్నటికిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, ఉర్దూ, హిందీ, ఆంగ్ల భాషల అభివృద్ధికి సమాన కృషి చేసే విషయంలో వాటికి సమానంగానే పరిగణిస్తున్నామని స్పష్టం చేశారు.

తన రెండు రోజుల హైదరాబాదు పర్యటన సాంస్కృతిక యాత్ర క్రింద భావిస్తున్నానని డాక్టర్ కరన్‌సింగ్ అన్నారు.

కేంద్ర హిందీ సంస్థాన్ అధ్యక్షులు, రాష్ట్ర సాంకేతిక విద్యామంత్రి శ్రీ టి. పాయగ్రీవాచారి ఈ సంస్థాన్ ఆశయాలను డాక్టర్ కరన్‌సింగ్‌కు వివరిస్తూ, ఈ సంస్థానికు కూడా ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు.

నిన్న ఉదయం శ్రీ పాయగ్రీవాచారి డాక్టర్ కరన్‌సింగ్‌కు విందునివ్వడం చేశారు. శ్రీ బాగారెడ్డి, శ్రీమతి రోడామిస్త్రీ, కేంద్ర హిందీ డైరెక్టరేట్ డైరెక్టర్ శ్రీ హర్‌బంశ్ కర్న, బాబూ గంగారన్‌సింగ్, శ్రీ మోటూరు సత్యనారాయణలతో పాటు అనేకమంది ప్రముఖులు ఈ సన్మానోత్సవానికి హాజరయ్యారు. (హిం. స.)

పంటగాస్

జంటనగరాలలో వంటగ్యాస్‌కు ఏర్పడిన కొత్త మంగళ 15 రోజులలో తీరిపోయే సూచనలు కన్పిస్తున్నాయి.

జంటనగరాలలో 78 వేల గ్యాస్ సిలిండరు వినియోగంలో వున్నాయి. హిందుస్థాన్ పెట్రోలియం (ఎస్సో)—20 వేలు, కాల్‌గాస్—10,500, భారత్ పెట్రోలియం 10 వేలు, ఇండియన్ ఆయిల్ ఇండేన్) వారివి 28,500 సిలిండరు సరఫరా చేస్తున్నారు.

విశాఖపట్టణంలోని పెట్రోలు శుద్ధి కర్మాగారం పని చేయక పోవటం వల్ల గ్యాస్ కొరత ఏర్పడినట్లు హిందూస్థాన్ పెట్రోలియం డివిజనల్ మేనేజరు శ్రీ బి. శివలింగయ్య చెప్పారు. పెట్రోలియం శుద్ధి కర్మాగారం పూర్తి ఉత్పత్తిని ప్రారంభించినందున గ్యాస్‌కు ఏర్పడిన డిమాండును తట్టుకోగలమని, రెండు వారాలలో వాడకం దారులకు గ్యాస్ అందజేయ గలమని ఆయన అన్నారు ఎస్సో, కాల్‌గాస్ సిలిండరు విశాఖ పట్టణం నుంచి మిగిలినవి మద్రాసునుంచి వస్తాయి.

సిద్ధిపేట రెవిన్యూ సిబ్బంది రిక్రియేషన్ క్లబ్ ఎన్నికలు

సిద్ధిపేట రెవెన్యూ సిబ్బంది రిక్రియేషన్ క్లబ్ ఎన్నికలు డిప్యూటీ తహసిల్దారు శ్రీ ఎ. కిషన్ అధ్యక్షతన జరిగినవి, ఈ క్రింది వారు ఎన్నికైనారు:

అధ్యక్షులు— ఎ. కిషన్. కార్యదర్శి— కె. ఈశ్వరయ్య. కోశాధికారి— పి. మల్లేశు ఆర్గనైజింగ్ కార్యదర్శి— వెంకటేశ్వర్ రావు. క్రీడా కార్యదర్శి— మహ్మద్ మనూర్ అలీ. సభ్యులు:— రాధాకిషన్‌రావు, యస్. సరళరాములు, టి. వి. కృష్ణమూర్తి, ఎ. సర్వింపోరావు.

సిద్ధిపేటలో బస్ ఢీకొని ఒకరి మృతి

సిద్ధిపేటలో 18 వ తేదీ రాత్రి హాస్పిటల్ క్రాసింగ్ సమీపమున జనగామ డిపోకు చెందిన ఆర్. టి. సి. బస్ సిద్ధిపేట నుండి జనగామకు పోతుండగా ఒక సైకిలును ఢీ కొన్నది. సాయి ఇసుప సామాను కొనుగోలు చేసే వ్యాపారి శ్రీ సాదిక్ అలీ వెంటనే మృతి చెందాడు. శ్రీ సాదిక్ అలీ సిద్ధిపేటకు 8 కిలోమీటర్ల దూరమున గల దుద్దెడ గ్రామములో పాత ఇనుపసామాను కొరకు చేసే సైకిల్‌పైన సిద్ధిపేటకు వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. పోలీస్ వారు డ్రైవర్ ఎ. సిద్ధయ్యను అరెస్ చేసి జామీనుపైన విడుదల చేశారు. కేసును రిజిస్టర్ చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

భారతి

సెప్టెంబరు 1979 సంచిక వెలువడింది

జవనాడి	డాక్టర్ మిరియాల రామకృష్ణ
ఆర్తి	శ్రీ గద్దె బుచ్చిబాబు
పాపం! సూరన్న	శ్రీ చిట్యాల రవిందర్
బాలో కలిగే భావపరంపర	డా॥ ఎస్. గంగప్ప
డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా	శ్రీ కాకుమాను తారానాథ్
ఏ గీతిక వినిపించేది	బైరవరసు
బ్రిటిషు పాలనలో జానాం, నిరుద్యోగం, పేదరికం	డా॥ బి. ఆర్. కె. రావు
ఎక్స్‌క్యూజ్ మీ ...	శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు
అంతర్యుద్ధం	శ్రీ సూరం శ్రీనివాసులు
భారతీయ సాహిత్య విమర్శ: అవతారిక	డా॥ కోవెల సంపత్కుమారాచార్య
శిల	డా॥ నాయని కృష్ణకుమారి
సిరా మార్చాలి	శ్రీ మొర్రమ సర్వోత్తమరెడ్డి
శంకుస్థాపన	శ్రీ వాడపల్లి లక్ష్మీనారాయణాచార్యులు
ఆనందమే నేను!	
అహం ముళ్ళు	శ్రీ రంధి సోమరాజు
కవిరాజ శిఖామణి అనువాదపద్ధతి	సత్యప్రియ
జ్ఞానరేఖ	
పడవను దోచుకుపోయే ప్రవాహాలు	శ్రీ రామాచంద్రమౌళి
విష్ణుకుండినులు ఇక్ష్వాకులవనుయాయులా?....	శ్రీ కె. రామమోహనరావు
గది	శ్రీ ధూర్జటి వేంకట బాలాజి
యయాతి చరిత్రమె మొట్టమొదటి అచ్చతెలుగు కావ్యము	డా॥ కె. వి. సుందరాచార్యులు
కొండమీద యిల్లు	శ్రీ వివినమూర్తి
ప్రజలూ — ప్రజాకవీ	డా॥ నరసింహారెడ్డి
మన రాజ్యాంగములో ప్రాథమిక నిధులు	శ్రీ విశ్వనాథం బత్తినేని

వెల రు. 1-50

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల మరియు విద్యుచ్ఛక్తి శాఖ, ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ సర్కిలు, మూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా.

నెం. డి. బి./డి1/యస్ టి-1/162M, తి. 4.9.79.

టెండరు నొటీసు నెం. 4/79—80

ఈ దిగువ పేర్కొనబడిన కంట్రాక్టు పనికి గాను సీలుపరిచిన టెండర్లు క్రింద సంతకం చేసిన వారికి అందినవి. ఈ పనులకు దాఖలైనవి టెండరుదారులు సూచించిన విధముగా రిజిస్టర్డు క్లాసు 1 సివిల్ కాంట్రాక్టర్లు నుండి మరియు పేరుగాంచిన సంస్థలనుండి వచ్చినవి. మూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే కాకినాడ వారి కార్యాలయమునందు తేది 9.10.79 సా. 12.00 గం.లకు తీసుకోబడును. అదే రోజున గం. 12.30 నిముషాలకు టెండరులు తెరువబడును.

వ.నెం.	పని పేరు	కాంట్రాక్టు పద్ధతి	దరావత్తు సొమ్ము: డిమాండ్ డ్రాఫ్టుద్వారా లేక చలానా ద్వారా కట్టు వలసినది 1½%వంతున	దరావత్తు సొమ్ము: అగ్రిమెంటు పైమొత్తము బ్యాంకు గ్యారంటీ ద్వారా	టెండరు షెడ్యూలు అమ్మకపు వన్నుతో సహా	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి శాఖకు	టెండరు పత్రములు అర్హమగు తేదీలు	టెండరు పత్రములు స్వీకరించు దరఖాస్తులు తీసుకోబడు ఆఖరుతేదీ	కాంట్రాక్టు కాలం పరిమితి
[1]	[2]	[3]	[4]	[5]	[6]	[7]	[8]	[9]	[10]
1.	ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్టులోని 1 వ్యాపునందు 30 మీ. నుండి 670మీ. వరకు "ఆర్.సి.సి." డయాఫ్రమ్ వాల్ 0.80 మీ. మందముతో నిర్మించుట.	L. S.	రూ. 76000	రూ. 51000	రూ. 105	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఏలేరు రిజర్వాయరు కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం.1 ఏలేశ్వరం.	28.9.79 నుండి 5.10.79 వరకు	25.9.79	9 నెలలు
2.	ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్టు వందు 3 వ నంబరు గ్యాప్‌లో అప్రోచ్ చానల్ మీ. 0.00 నుండి మీ. 225 వరకు అనగా స్పిల్‌వే రెగ్యులేటర్ వరకు త్రవ్వుట మరియు స్పిల్‌వే రెగ్యులేటరు పునాదులను [+]78.00 ఎలివేషన్ వరకు త్రవ్వుట	L.S.	107000	71000	105	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఏలేరు రిజర్వాయరు కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం.2 కాకినాడ.	28.9.79 నుండి 5.10.79 వరకు	25.9.79	12 నెలలు
3.	ఏలేరు రిజర్వాయరు 3వ నంబరు గ్యాపునందు స్పిల్‌వే రెగ్యులేటరు మండిసన్ వాల్ కోర్పు మీ. 0.00నుండి 265మీ. వరకు త్రవ్వుట	L. S.	184000	123000	105	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏలేరు రిజర్వాయరు కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం.2 కాకినాడ.	28.9.79 నుండి 5.10.79 వరకు	25.9.79	18 నెలలు

3. టెండరు పత్రములు ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ సర్కిల్ మూపరింటెండింగ్ ఇంజనీరు కాకినాడ వారి కార్యాలయము నుండి పైన ఉదహరించబడిన తేదీలో పొందవచ్చును.

4. టెండరు ఫారములు కొరకు ధరఖాస్తులలో టెండరు ఫారముల ఖరీదులతో సహా ఏ విధముగా ప్రెజరీ చలానాను 7 వ గడిలో చూపిన విధముగా 882 క్యాషు మెమొ చెల్లు" కు జమకట్టి పదరు చలానాను జతపర్చవలెను.

5. టెండరు పత్రములను సదరు టెండరు ధరఖాస్తుదారులు స్వయముగా గాని లేకవారి అనుమతి పొందబడిన ఏజంట్లు ద్వారా గాని పొందవచ్చును. టెండరు పత్రములు పోస్టు ద్వారా పొందగోరువారు దరఖాస్తులోపాటు నాలుగు రూపాయలు అదనముగా దెల్లించవలెను. పోస్టులో పంపిన టెండరు పత్రములు ఏ కారణము చేతనయినా సకాలములో చేరని ఎడల మూపరింటెండింగు ఇంజనీరు వారికి ఎట్టి బాధ్యతయును లేదు.

6. ఆంధ్రప్రదేశ్ [ఐ అండ్ పి, డిపార్ట్‌మెంట్] చీఫ్ ఇంజనీరు వారివద్ద రూ. 50,000డిపాజిటు చేసిన టెండరు దరఖాస్తుదారులు ఒక శాతము వంతున గరిష్ఠ ధరావత్తు సొమ్ము రూ. 75,000 లకు మించకుండా కట్టుటకు అర్హులు.

7. టెండరు పత్రములు క్లాజు నెం. 6 ప్రకారముగాని, క్లాజు నెంబరు 2 లో పాలుగల గడిలో చూపిన విధమునకు గాని తిప్పుము ఉన్నయెడల టెండర్లు పూర్తిగా నిరాకరింపబడును.

8. డిపార్టుమెంటు వారు సమ్మతించిన టెండరు షెడ్యూలుకు భిన్నముగా వచ్చిన టెండర్లు పూర్త

మంత్రి కోనేరు వివరణ

హరిజనుడికి అన్యాయం జరిగిందనే ప్రచారం

[illegible] సెప్టెంబరు 11: హరిజనుడికి అన్యాయం జరిగిందనే ప్రచారానికి మోసపోయారని, వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు విజయం దక్కకూడదని [illegible] శ్రీ కోనేరు రంగారావు విన్నవించి విజ్ఞప్తి చేశారు.

కృష్ణాజిల్లా పేద ప్రజల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, పై విధంగా ప్రచారం చేసే వారి మాటలు నమ్మి జనతాకు ఓటు వేస్తే, మతతత్వ శక్తులకు జనసంఘం, ఆర్. ఎస్. ఎస్. శక్తులు పార్టీకి ఆధిపత్యం వహిస్తున్నందు వల్ల హరిజనులు తెప్పలు చెల్లోకట్టు అనే విధంగా చివర నిలబడే పరిస్థితి రాగలదని ఆయన హెచ్చరించారు. మత తత్వ వాదుల కారణంగా శ్రీ రామ్ దూరాన్ని బయటికి వస్తే అప్పుడు అభ్యంతరం ఉండబోదని ఆయన అన్నారు.

శ్రీ రామ్‌కు విజంగా అన్యాయం చేసింది శ్రీ సెంజీవయ్య, శ్రీ చంద్రశేఖర్, శ్రీ చరణ్ సింగ్‌లేనని, వీరంతా కుటుంబం కొలాజికే అని విధాన సభలో ఆయన ప్రకటించారని శ్రీ రంగారావు అన్నారు. ఆ కుటుంబం ఆయనకు ముచ్చటగొలిపే స్థానం ఇచ్చి పట్టిందే కాని, ఏనాడూ ఆగౌరవ పరచలేదని మంత్రి వివరించారు. రెండుఖర్చ ఏళ్ల పాటు పార్టీ అధ్యక్షులుగా విశిష్టంగా విమర్శిస్తూ శ్రీ రామ్‌ను అడ్డం పెట్టుకొని పేదలకు మేలు చేయాలని చూస్తే వారు హర్షించకపోవచ్చు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా ఉండి, ఆ ప్రతిపాదన త్రిప్పి కొట్టాలని ఆయన అన్నారు.

హాస్టల్ వార్డెన్లపై విమర్శ

హరిజన హాస్టళ్ల నిర్వహణ కోసం ఆ వర్గాలకు చెందని విద్యుత్‌లేని వార్డెన్లు, మాత్రమే వ్యవహరిస్తున్నారు తీరును మంత్రి విశిష్టంగా విమర్శించారు. పంచాయతీ హాస్టళ్ల విద్యార్థుల సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని, కాంగ్రెస్ ఆ వ్యతిరేకులు హరిజన విద్యార్థులను రెచ్చగొట్టాలని ప్రయత్నిస్తున్నారని మంత్రి అన్నారు.

శ్రీ కాప్తి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ పిల్లా వెంకటేశ్వరరావు నివేదిక సమర్పించారు. శాసన సభ్యుడు శ్రీ పితాని చిన్న, సర్వశ్రీ కోడి బోయిన వీరరాఘవరావు, కొండేటి వీరరావు పట్టు, మూల్పూరి వెంకటేశ్వరరావు, జీవ రత్నం ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీమతి గాంధిని వచ్చే ఎన్నికలలో సమర్థించాలని, వచ్చే నెల మొదటి వారంలో గన్నవరంలో పేద ప్రజల కాంగ్రెస్ మహా సభ నిర్వహించాలని కార్యకర్తల సమావేశం తీర్మానించింది.

కాలేజి విద్యార్థులచే తరగతుల బహిష్కరణ

విజయవాడ, సెప్టెంబరు 11: శాతవాహన కళాశాల విద్యార్థులపై విద్య ఉదయం [illegible] దాడి జరిగిన అనంతరం, అంతకు విరబడగా ఎస్. ఆర్. ఆర్., వి. వి. ఎం., పిలిబెట్టి కాలేజీల విద్యార్థులు తరగతులను బహిష్కరించినట్లు ఎస్. ఎస్. ఐ. పట్టణ కార్యదర్శి శ్రీ బి. వి. బాబ్జీ తెలిపారు.

పట్టణ హరిజన పార్టీ కార్యదర్శి శ్రీ అంబుతారాములు, ఎస్. ఎస్. ఐ. రాష్ట్ర కార్యదర్శి శ్రీ వి. ఉమా మహేశ్వరరావు, జిల్లా కమిటీ కార్యదర్శి శ్రీ వి. మల్లారావులు పేర్కొనగా ప్రకటనలు చేస్తూ శ్రీ కృష్ణపై దాడి జరిపిన దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సిటీ బస్సుల వ్యవహారం

సిటీ బస్సుల జాతీయకరణ విషయంలో అధికారులు తమ పట్టింపు విడిచిపెట్టకోవాలని యునైటెడ్ ఇండిపెండెంట్స్ నాయకులు విన్నవి పబ్ కలెక్టరుకు ఒక వినతిపత్రం సమర్పించారు. వెంటనే జాతీయం చేయాలని, తక్షణం [illegible] బస్సుల సేవలు, ప్రయాణికుల సంఖ్య పెరుగుగా పాటించి అనుసరించే విధానాలని వారు కోరారు. విన్న వెంటనే ఉద్యమం జరుపవలసిన పరిస్థితి వస్తుందని వారు హెచ్చరించారు.

ఫెర్నాండెజ్ ర్యాలీ

పాట్నా, సెప్టెంబరు 12: జనతా పార్టీలోని జనసంఘం వర్గం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ వంటి మతపరమైన శక్తులు పార్టీని కైవసం చేసుకోవడానికి ప్రయత్నించినందు వలనే జనతాపార్టీ విచ్ఛిన్నం అయినదని కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ స్పష్టం చేశారు.

పార్టీలో మనవలికి సిద్ధాంతాలపై పట్టు ఉన్నా, దేశ ప్రయోజనాల రీత్యా, తాము జనతాపార్టీలోనే కొనసాగామని, అయితే తాము తమ ప్రగతిశీల సిద్ధాంతాలను, ఆదర్శాలను, ఆర్థిక విధానాలను నిడనాడరు. సోషలిస్ట్ జనతాపార్టీ కార్యకర్తల [illegible] పార్టీలు చేసిన త్యాగాలే ప్రసంగిస్తూ పెర్నాండెజ్ నేడిక్కడ అన్నారు. కొన్ని ప్రత్యేక [illegible] పరిస్థితులలో జనతాపార్టీ శ్రేణులు జరిగినదని, ఇందిరాగాంధి నియంతృత్వాన్ని తుదముట్టించడానికి తామందరం కలసి కట్టుగా పనిచేయడానికి తామందరం కట్టామని, కాని పార్టీలో నెలకొన్న ముఖ్యాతరం పార్టీని విచ్ఛిన్నం చేసినదని ఆయన చెప్పారు.

చరిత్ర గమనం తన వేగాన్ని అనుసరించి సాగుతూ ఉంటుందని, దాన్ని శ్రీమతి ఇందిరాగాంధి గాని, శ్రీ మురార్జీ దేశాయి గాని, శ్రీ అటల్ బిహారీ వాజపేయి గాని ఆపలేరని శ్రీ ఫెర్నాండెజ్ వ్యాఖ్యానించారు. (హి. స.)

గుప్తా కమిషన్ నియామకంలో 'రాజకీయ ఉద్దేశాలు': స్టీఫెన్

న్యూఢిల్లీ సెప్టెంబరు 12

మారుతి వ్యవహారంలో ఇందిరా గాంధి, సంజయ్ తదితరులపట గుప్తా కమిషన్ నేలకొలిపిన అభిప్రాయాలపై వ్యాఖ్యానించడానికి కాంగ్రెసు (ఇ) కార్యవర్గ సభ్యుడు శ్రీ సి. ఎం. స్టీఫెన్ నిరాకరించారు. అసలు ఆ నివేదికను చదవాలన్న ఆసక్తి తనకు లేదన్నారు. అయితే ఆ కమిషన్ నియామకంలోగల రాజకీయ ఉద్దేశాన్ని, దానిని విడుదల చేసిన శ్రీ చంద్రశేఖర్ చర్య అంతరార్థం గురించి ప్రజలకు తమ పార్టీ నివేదిస్తుందని స్పష్టం చేశారు.

శ్రీ ఏ. సి. గుప్తాను సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా శ్రీమతి గాంధి ప్రభుత్వం నియమించలేదా? అన్న ఒక విలేకరి ప్రశ్నకు జవాబిస్తూ న్యాయమూర్తి చిత్తశుద్ధిపట్ల సంశయాలను తాము వ్యక్తం చేయడం లేదని, అయన నిజాయితీకూడా ప్రశ్నలు చేయడలచలేదని చెప్పారు. అయితే శ్రీ చరణ్‌సింగ్ ఇది వరలో డెప్యూటీగా మంత్రిగా వుండినపుడు శ్రీ డి. ఎస్. మాథుర్‌ను కమిషన్‌నుంచి తప్పించి శ్రీ గుప్తాను కమిషన్ ధ్యక్షులుగా నియమించిన సంగతి నొక్కివక్కాణించారు. శ్రీమతిగాంధి ఎన్నికతగాదాను విచారించిన అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సిన్హాను ప్రధానికి అనుకూలంగా తీర్పు ఇస్తే సుప్రీంకోర్టుకు నియమించేటు చూస్తామని శ్రీ మాథుర్ ఆశపెట్టినట్టు వార్తలు వ్యాపించగా ఆయన కమిషన్ అధ్యక్షపదవికి రాజీనామాచేయడం జరిగింది. మారుతి వ్యవహారం దర్యాప్తుకు శ్రీ హెచ్. ఆర్. ఖన్నా నిరాకరించారన ఆపిదపనే శ్రీ మాథుర్‌కు నష్టగించారని శ్రీ స్టీఫెన్ తెలిపారు.

గుప్తా కమిషన్ నివేదికను మీపార్టీ అధికారంలోకొస్తే ఏ దయిదా కోరులో పరిశీలిస్తుందా? అని ప్రశ్నించగా ఆ ప్రశ్నకు సమాధానం ఇవ్వబోమన్నారు. చరణ్‌సింగ్ ప్రభుత్వానికి మద్దతును ఉప సంహరించుకున్నందుకు శ్రీమతి గాంధిని అభినందించి, ఆ పిదప జగ్‌జీవన్‌రాంను ప్రధాని పదవికి బలపరచాలని కాంగ్రెసు (ఇ) సం శ్రీ చంద్రశేఖర్ పత్రికి చేశానని శ్రీ అంతూలే చేసిన ఆరోపణ గురించి తనకు తెలియదని శ్రీ స్టీఫెన్ తెలిపారు. చెన్నాయి.

ప. బెంగాల్ ప్రభుత్వ సిబ్బందికి ఎక్స్‌గ్రేషియా

కలకత్తా, సెప్టెంబరు 12: పశ్చిమబెంగాల్ ప్రభుత్వోద్యోగులకు దసరా పండగకు ఎక్స్‌గ్రేషియా ఒక్కొక్కరికి రు. 100 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. నెలకు రూపాయల వరకు జీతం తెచ్చుకునేవారికే ఇది చెల్లిస్తారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి డా. అశోక్‌మిత్రా నేడు ఈ విషయం శాసనసభకు తెలియచేశారు. రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించే రాష్ట్రం ఒక్క పశ్చిమ బెంగాలేనని చెప్పారు. రాష్ట్రప్రభుత్వ పరిశ్రమలలో పనిచేసే వారికి కూడా ఈ ఎక్స్‌గ్రేషియా వర్తిస్తుందని అన్నారు.

విద్యార్థినాయకునికి కత్తిపోటు

విజయవాడ, సెప్టెంబరు 12: ఇక్కడి శాతవాహన కళాశాల విద్యార్థి శ్రీ డి. వి. కృష్ణపై ఈ ఉదయం కాలేజి వద్ద కొందరు దాడి చేసి గాయపరిచారు. శ్రీకృష్ణ ఎస్. ఎస్. ఐ. జిల్లా శాఖ అధ్యక్షుడు. సంఘటన జరిగిన అనంతరం తరగతులను మూడు రోజులపాటు నిస్పేంద చేశారు.

కాలేజివద్ద గొడవలు జరుగవచ్చునని దుష్టుల్లో కూడా పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు. కొందరు వెనుకవైపునుంచి వచ్చి విద్యార్థిపై దాడి జరిపినట్టు చెప్పబడుతోంది. పోలీసులు అగంతకులకోసం గాలిస్తున్నారు. ఇదిలా లేకపోయినప్పటికీ డి. ఎస్. పి. శ్రీ కె. వెంకటేశ్వర్లు తెలిపారు. గాయపడిన విద్యార్థిని అనుసరించి తదుపరి తెలియనున్నదని శ్రీ స్టీఫెన్ తెలిపారు. చెన్నాయి.

గుంటూరు రైతులచే పొగాకు కట్టల దగ్ధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 12: పొగాకు రైతులు నిన్న సాయంత్రం ఇక్కడ పొగాకు బోర్డు కార్యాలయం ముందు పొగాకు కట్టలను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వం మొదట ఇచ్చిన హామీని బట్టి తమ వద్ద నుంచి పొగాకు పూర్తిగా కొనడం చెయ్యనందుకు, తాము వెచ్చిన కట్టలలో చాలా భాగం నాణ్యత కొరత సాకుతో తిరస్కరించినందుకు నిరసనగా పై ప్రదర్శనాన్ని ఆంధ్రప్రదేశ్ పొగాకు రైతుల సహకార సంఘాల సమాఖ్య జరిపి, పర్జీవిజయాతో పాటు అన్ని రకాల పొగాకు రైతులు, వ్యాపారులు, పొగాకు బోర్డు, ఎస్. టి. సి. ఎలక్ట్రాంటువు సభ్యులను పరిశీలించేందుకై కేంద్రబృందం గుంటూరు వచ్చిన సందర్భంలో జరిగిన ఈ ప్రదర్శనకు మూతి లక్ష్మయ్య, శ్రీ ఎర్రేని పిచ్చయ్య నాయకత్వం వహించారు.

కేంద్ర బృందం నాయకుడు, పొగాకు బోర్డు మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. చక్రవర్తి ప్రదర్శకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పొగాకు బోర్డు చట్టం పరిధిని విస్తరించి పేపే ఉద్దేశంతో పరిశీలనలకు తమను ఇక్కడకు వచ్చామని ఆయన అన్నారు. రైతుల సూచనికి అందోళనను కేంద్రానికి నివేదిస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం పై బృందం ఎదుట ఇంటర్ కళాశాల విద్యార్థులు తమ సమస్యలు వివరించారు.

ఇంటర్ మొదటి ఏడాది విద్యార్థులకు సౌకర్యం

హైదరాబాదు, సెప్టెంబరు 12: ప్రభుత్వ జూనియరు కళాశాల అలియా ఇంటర్ కళాశాల అధ్యక్షుడు శ్రీ కె. కాశీనాథ్ నాయకత్వాన జంటనగరాలలోని అనేక జూనియరు కళాశాల కార్యవర్గ సభ్యుల ప్రతినిధి బృందం విద్యా మంత్రి శ్రీ బి. వెంకట్రామ్‌ను కలిసి ఇంటర్మీడియేట్ విద్యార్థుల సమస్యలు గురించి చర్చించారు.

రెండవ సంవత్సరం పనులు పూర్తి చేసే లోగా ఇంటర్మీడియేట్ విద్యార్థులు మొదటి ఏడాది పరీక్షలకు కూర్చొని, మార్కులు రాయాన్ని తుదముట్టించడానికి తామందరం ఉద్యమిస్తామని, కాని పార్టీలో నెలకొన్న ముఖ్యాతరం పార్టీని విచ్ఛిన్నం చేసినదని ఆయన చెప్పారు.

చరిత్ర గమనం తన వేగాన్ని అనుసరించి సాగుతూ ఉంటుందని, దాన్ని శ్రీమతి ఇందిరాగాంధి గాని, శ్రీ మురార్జీ దేశాయి గాని, శ్రీ అటల్ బిహారీ వాజపేయి గాని ఆపలేరని శ్రీ ఫెర్నాండెజ్ వ్యాఖ్యానించారు. (హి. స.)



కర్నూలులోని ఇంటర్ కళాశాల ఆటల పోటీలలో సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాల విద్యార్థిని [illegible] వస్తానను, వ్యక్తిగత చాంపియన్‌షిప్ గెలుచుకున్నది.

సనత్‌నగర్ సమీపంలో హోవర్‌బిడ్డి నిర్మాణం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 12: సనత్‌నగర్ దగ్గర రైలుమార్గంపై హోవర్‌బిడ్డి నిర్మాణం 238 లక్షల ఎస్టిమేటు రూ.లతో నిర్మాణం కాగలదని రహదారి భవనాలశాఖ మంత్రి శ్రీ ఎం. బాగారెడ్డి చెప్పారు.

మంత్రి ఇలా అన్నారు: "ఇందులో సుమారు 101 లక్షలు పి. డబ్ల్యు. డి. రైల్వేలవంతు 137 లక్షల 80 వేల రూ. లు రైల్వేబోర్డు అనుమతికి ఇది పంపబడినది. ఈ పని లాంచనాల్ని తీరలేదుగనుక 80—81 బడ్జెటులో దాన్ని తీసుకోజాలమని రైల్వేబోర్డువారు అన్నారు.

లాంచనాలు పూర్తయ్యేగనుక 80—81 కార్యక్రమంలోంచి దాన్ని తగ్గించవద్దని కోరుతున్నాం. దీన్ని 81—82 లో తీసుకోగలమనే దోరణిలో రైల్వేవారు ఉన్నారు. మొదట అనుకున్నప్రకారమే పనిజరపాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినది.

అభినవ భస్మాసురులు

పాట్నా, సెప్టెంబరు 12: సెక్యులర్ జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజనారాయణ్, సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమాయేలు అభినవ భస్మాసురులని జనతాపార్టీ నాయకుడు శ్రీ రామానంద తివారీ వ్యాఖ్యానించారు.

శ్రీ జగ్జీవనరాంను ప్రధాని కాకుండా పార్లమెంటును రద్దు చేయడం, తత్ఫలితంగా ఇదంతా తమ ఆత్మ ప్రబోధాన్ని అనుసరించి చేశానని రాష్ట్రపతి అనడం కేవలం హాస్యాస్పదమని శ్రీ తివారీ ఆరోపించారు. లోక్‌సభలో 71 లోక్‌సభ సభ్యుల మద్దతును కలిగి ఉన్న శ్రీ చరణ్‌సింగ్‌ను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించడం, అదే 210 మంది సభ్యుల మద్దతు గల శ్రీ జగ్జీవనరాంను ఆహ్వానించకపోవడం మొదటి నుండీ పన్నిన కుట్ర అని, ఒక హరిజన నాయకున్ని ప్రధాని కాకుండా నిరోధించడం శ్రీ నీలం సంజీవరెడ్డి వ్యక్తిగత అభిమతమని ఆయన విమర్శించారు.

కేంద్రంలో ప్రధాని శ్రీ చరణ్‌సింగ్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్‌లు కలిసి బీహార్‌లో జాతీయ వాదమనే కాలకూట విషయాన్ని నలువైపుల విస్తరిస్తున్నారని, ఇది మతతత్వవాదుల కంటే ప్రమాదకరమైనదని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ నాయకులు ముందు సోషలిస్టు పార్టీని ధ్వంసం చేశారు. అనంతరం జనతాపార్టీలో చేరి దాన్ని కూడా విచ్ఛిన్నం చేశారని శ్రీ తివారీ తీవ్రంగా ఆరోపించారు. ఇకముందు వీరు సెక్యులర్ జనతా పార్టీని కూడా సర్వనాశనం చేయగలరని ఆయన చెప్పారు.

హైదరాబాదు టి.వి

గురువారం 13-9-79

సాయంత్రం 7 గం.కు పిలింస్ డివిజన్ వారి డాక్యుమెంటరీ చిత్రం, యువజన, మందడుగు, శ్రీ వెంకటేశ్వర స్తోత్రం — కుమారి కమలచే శాస్త్రీయ నృత్యపరిధిన చిత్తరంజన్‌చే సాటకచరి, హిందీ కార్యక్రమం.

అద్వానీ-ఇందిరా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: ఇందిరా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధిని రానున్న సెప్టెంబరు నెలలో పోటీ చేయడానికి, అర్థిగెన్సు ద్వారా అనర్హురాలుగా ప్రకటించే అధికారం ప్రస్తుత ఎపద్ధర్మ ప్రభుత్వానికి లేదని సమాచారశాఖ మంత్రి శ్రీ లాల్‌కృష్ణ అద్వానీ స్పష్టం చేశారు.

ప్రభుత్వ విధానాలను, కార్యక్రమాలను ఇంతకీ ఎవరు ప్రాతినిధ్య వహిస్తున్నారో స్పష్టం కావడం లేదని, శ్రీ అద్వాని విలేకరులతో చెప్పారు. మారుతి వ్యవహారంలో గుప్తా కమీషన్ నివేదిక ఆధారంగా శ్రీమతి గాంధిని ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించాలని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతాన్ భూషణ్ ఒక వంక వాదిస్తారు. అయితే ఆ నివేదికను బుట్టదాఖలు చేసే విధంగా ఉన్నదని రైల్వే మంత్రి శ్రీ టి. ఎ. పాయి మరో వంక చెబుతారు అయితే శ్రీమతి ఇందిరాగాంధి తన రాజకీయ ప్రయోజనాలను సాధించేటందుకే అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, గుప్తా కమిషన్ సమర్పించిన నివేదిక ద్వారా స్పష్టమవుతుందని, అలాగే తన కుటుంబ సభ్యుల ఆర్థిక ప్రయోజనాల నుద్దేశించి అధికార దుర్వినియోగం చేసారని గుప్తా కమీషన్ సమర్పించిన నివేదిక ద్వారా స్పష్టమవుతుందని శ్రీ అద్వానీ ఆరోపించారు. (హి. స.)

గుంటూరు కళాశాల విద్యార్థుల సమ్మె

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, సెప్టెంబరు 11: హైదరాబాదులోని వెల్లిగర్ హాస్టళ్ళ విద్యార్థుల అరెస్టును ఖండిస్తూ, వారి హాస్టళ్ళు తిరిగి తెరవాలని కోరుతూ సోమవారం నిర్వహించిన సమ్మెలో ఇక్కడ వైద్య కళాశాల విద్యార్థులు, మరి కొన్ని కళాశాలల విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొనారు.

WANTED

ప్రభుత్వ వ్యవసాయ శాఖలలో పనిచేయుటకు ప్రభుత్వంచే నడుపబడు అగ్రికల్చరల్ పరీక్షకు శిక్షణపొందుటకు స్త్రీపురుష అభ్యర్థులు కావలెను. శిక్షణ కాలము 3 నెలలు. స్టైపెండు కలదు. ఉచిత పోస్టేజి వసతి, పుస్తకములు లభించును. భోజన వసతి కలదు. శిక్షణ తెలుగు, పరీక్ష పాసైనవారు రు. 425 లు జీతమును పొందు Field man, Demonstrate Assistant, Clerk, Cratt Instructor, V.L.W. ఉద్యోగములు పొందుదురు. అర్హత 8th Passed to Degree ఇతర వివరములకు అప్లికేషన్ ఫారమునకు క్రింది అడ్రసుకు రు. 2 ఎం.ఓ. చేసి పంపగలరు.

గమనిక: శిక్షణ పోస్టులు మెరిటుగా కూడా ఇవ్వబడును.

Principal Indian Agro Technical Training College,
P. H. Road, Koyambedu, Madras.602 102

సోలార్ మిల్క్ పౌడర్

[మంచి నాణ్యత గలిగిన స్కిమ్‌డ్ మిల్క్ పౌడర్] అనువైన పాకింగులలో అభించును.

[కాఫీ, టీ, పెరుగు, ఐస్‌క్రీమ్, తీపి పిండివంటలు తయారుచేయుటకు ఉపయోగకరము.

సంప్రదించండి:

ఈ స్టరన్ ఎజన్సీస్ [రజిస్టర్డ్]
30, బందర్ వీధి, సికింద్రాబాదు—600001



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna, Phones: 36992, 35867.